

# రెండో విడత రుణమాఫీ ప్రక్రియ మొదలు పెట్టాం



8లో.. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 22, జులై 2024 16 పేజీలు

బహుళ ప్రయోజనాలకు

# రేషన్‌కార్డులే ప్రామాణికం



2 లో..

- కొత్త కోడళ్ళకు దక్కనిచోటు
- యేండ్ల తరబడి లబ్ధిదారులకు ఎదురుచూపులే
- రేషన్‌కార్డులు లేక సంక్షేమ పథకాలకు దూరం అవుతున్న నిరుపేదలు

గుండాల, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలన్నింటికి రేషన్‌కార్డునే ప్రామాణికంగా చూపుతుంది. ఫలితంగా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని నిలువ నీడ లేని నిరుపేద లబ్ధిదారులు రేషన్‌కార్డులు లేక ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను పొందలేకపోకుండా పోతున్నారు.ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీం అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకుని డిశంబర్ 28 నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.



సోలార్ వీధి దీపాలు

# వెలిగేనా?

- గతంలో పలు గ్రామాల కూడళ్లలో ఏర్పాటు
- పలుచోట్ల బ్యాటరీలను చోరీ చేసిన దుండగలు
- శిథిలావస్థలో పలు స్థంబాలు
- మరమ్మతులు కరువు.. పట్టించుకోని అధికారులు
- లక్షలు వెచ్చించినా ఫలితం శూన్యం
- నిరుపయోగంగా సోలార్ విద్యుద్దీపాలు

చిట్యాల రూరల్, 21, ప్రభాతవార్త: గ్రామాల్లోని వీధుల్లో ఏర్పాటు చేసే విద్యుద్దీపాలకు ఏడాదికి లక్షల్లో విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది.ఒక్కోసారి గ్రామ పంచాయతీలకు వచ్చే కొద్దిపాటి ఆదాయంలో ముప్పైశాతం వరకు విద్యుత్ బిల్లులకు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. దీంతో సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితి తప్పుతుందని పలు గ్రామ పంచాయతీల పాలకవర్గాలు సమగ్ర నీటి యాజమాన్య పథకం (వాటర్ షెడ్ పథకం) ద్వారా సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేసుకున్నాయి.

2 లో..

ఈగలే కదా అని..

# లైట్‌గా తీసుకోవద్దు



2 లో..

బీబీనగర్, జూలై 21 ప్రభాతవార్త: వర్షాకాలం మొదలు కావడంతో దోమలు.. ఈగల బెడద మళ్లీ మొదలైంది. ఒకవైపు దోమలు రాత్రి వేళ ఇండ్లల్లోకి దూరి మనుషుల రక్తం తాగుతుండగా మరోవైపు బహిరంగ ప్రదేశాల్లో ఉంచిన ఆహార పదార్థాలపై ఈగలు వాలి వ్యాధులను కలుగజేసే ప్రమాదం లేకపోలేదు. ఇంటితో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే వీటి భారి నుంచి మనల్ని మనం కాపాడుకోగలం. అల్ప ప్రాణులే కాదా అని వదిలేస్తే అవి మన ప్రాణం మీదకు తీసుకురావడం ఖాయం. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ముందుగా అవి పట్టుకుండా చేయాలి.ఆ మేరకు ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజలు సహకరించాలి. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాకాలం ప్రారంభమైంది.

# శిశు గృహసేవలు ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త: శిశు గృహ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. సఖి, స్వదార్ గృహాలు ఎలాంటి ఆధారం లేని వారికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని ఆయన అన్నారు.



16లో.. 300 ఎకరాల్లో నష్టం జరిగినట్లు నివేదిక

# సమాజ రుగ్మతులకు బుద్ధుని బోధనలే శరణ్యం

టూరిజం ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

నాగార్జునసాగర్, ప్రభాతవార్త: సమాజంలోని సమస్యలకు బుద్ధుని బోధనలే శరణ్యమని తెలంగాణ టూరిజం పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. అదివారం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో జరిగిన ధర్మచక్ర పరివర్తన దినోత్సవ సభలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.



8 లో..

# బహుళ ప్రయోజనాలకు రేషన్‌కార్డులే ప్రామాణికం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని 17 మండలాల పరిధిలోని 421 గ్రామపంచాయతీల్లో, ఆరు మున్సిపాలిటీలలో గల 1,66,876 కుటుంబాల నుంచి ఆరు గ్యారెంటీ స్కీంలలో లబ్ధిపొందే లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. వారం రోజుల పాటు గ్రామసభల ద్వారా ప్రజల నుంచి 2,64,922 ప్రజాపాలన ధరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ధరఖాస్తులను జనవరి 17 లోపు ఆన్‌లైన్ చేసిన రేషన్‌కార్డులు లేకపోవడంతో ఉచిత విద్యుత్, గృహజ్యోతి పథకం కింద సబ్సిడీ గ్యాస్ పొందలేకపోయారు. దీనికి తోడు ఇటీవల మరో ప్రతిష్టాత్మకమైన రుణమాఫీ పథకానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపినా రుణమాఫీ పథకం లబ్ధిదారుల జాబితాను గుర్తించడంలో రేషన్‌కార్డునే ప్రమాణికంగా తీసుకోవడంతో రేషన్‌కార్డులు లేని అనేకమంది నిరుపేద రైతులు రుణమాఫీ జాబితాలో చోటు దక్కకుండా పోయింది. ఇదిలా ఉండగా గత పదేండ్లుగా నిలువ నీడ లేని నిరుపేద లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టకపోవడంతో అనేకమంది లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందని ద్రాక్షలాగానే మారాయి. పెండ్లి చేసుకుని కొత్త కోడళ్ళుగా జీవన పోరాటం సాగిస్తున్న లబ్ధిదారుల పేర్లు పాత రేషన్‌కార్డులో అవకాశం కల్పించకపోవడంతో ఇటీవల ప్రజల నుంచి ప్రభుత్వం ప్రజాపాలన పేరిట స్వీకరించిన ధరఖాస్తులన్ని మహిళల పేరుమీదనే స్వీకరించారు. ఇందులో కొంతమంది మహిళా లబ్ధిదారులకు రేషన్‌కార్డులు లేకపోవడంతో ఆరు గ్యారెంటీల స్కీముల్లో అమలు చేసే సంక్షేమ పథకాలు పొందలేకపోయారు. ప్రభుత్వం అమలు చేసే బహుళ ప్రయోజనాలకు రేషన్‌కార్డునే ప్రమాణికంగా గుర్తిస్తుండడంతో అంగట్లో అన్ని ఉన్నా ... అల్లుడి నోట్లో శని అన్నచందంగా రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోవడమేనని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 2081 రేషన్ షాపుల ద్వారా రూ.10,07,214ల కుటుంబాలకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నా .. గత పదేండ్ల క్రితం పుట్టిన పిల్లల పేర్లు గతంలో జారీ అయిన రేషన్‌కార్డుల జాబితాలో చోటు దక్కకపోవడంతో పాటు గత 20 యేండ్లుగా వేరు కాపురాలుగా ఉండి జీవనం సాగిస్తున్న లబ్ధిదారుల దరికి నూతన రేషన్‌కార్డులు దరి చేరకపోతుండడంతో అనేక సంక్షేమ పథకాలు దూరం అవుతున్నాయి. ఆరోగ్య శ్రీ కంటే మొదలుకుంటే ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీ స్కీంలతో పాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రుణమాఫీ పథకాన్ని సైతం రేషన్‌కార్డునే కీలకంగా ఉండడంతో అర్హులై ఉండి ప్రభుత్వం కల్పించే రాయితీ ఫలాలకు దూరం అవుతున్నారు. ఈ పరిస్థితి ప్రధానంగా యాదాద్రి జిల్లాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. శుక్రవారం విడుదల చేసిన రుణమాఫీలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని డీసీసీబీ పరిధిలోని 72,513 మంది పంట రుణాలు పొంది 316.55 కోట్ల పంట రుణాలను మాఫీ పొందాల్సిన జాబితాలో ఉన్నప్పటికి రేషన్‌కార్డులు లేనందున లబ్ధిదారుల సంఖ్య సగానికి పడిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు ఈ సంఖ్య తగ్గడానికి సాంకేతిక సమస్యలు ఉన్నప్పటికి ప్రధానంగా రేషన్‌కార్డులు లేకపోవడమే అర్హులై ఉన్న రైతులకు రుణమాఫీ జాబితాలో చోటు దక్కడం లేదన్నట్లు సమాచారం. కాగా .. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,68,790 మంది లబ్ధిదారులు ప్రజాపాలన కింద ధరఖాస్తులు చేసుకుంటే అందులో గ్యాస్ సబ్సిడీ కింద 2,30,412 మంది ధరఖాస్తులు చేసుకుంటే అందులో రేషన్‌కార్డు లేకపోవడంతో కేవలం 1,29,603 మంది లబ్ధిదారులు మాత్రమే ప్రయోజనం పొందుతున్నట్లు సమాచారం. ఇదే పరిస్థితి ఉచిత విద్యుత్‌ను పొందలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి బహుళ ప్రయోజనాలకు రేషన్‌కార్డునే ప్రమాణికంగా తీసుకునే ముందు అర్హులైన లబ్ధిదారులందరికి సకాలంలో రేషన్‌కార్డులను అందిస్తే తప్ప ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ ఫలాలు దరిచేరని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది.

# సోలార్ వీధి దీపాలు వెలిగేనా?

మొదటి పేజీ తరువాయి



గత కొన్నేళ్ళుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సిన సంస్థ చేతులెత్తేయడంతో అవి వృధాగా ఉన్నాయి. సంబంధిత అధికారులు సైతం వీటిపై దృష్టి పెట్టక పోవడంతో పంచాయతీకి విద్యుత్ బిల్లులు భారంతో పాటు ప్రజలు రాత్రిపూట వీధులగుండా వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### వాటర్ షెడ్ పథకం కింద...




చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి, ఏపూర్ గ్రామాల్లో వాటర్ షెడ్ పథకం కింద మంజూరైన నిధులతో పాటు పలువురు స్వచ్ఛందంగా అందించిన ఆర్థిక సహకారంతో ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధులలో, ఆలయాలు పలు ప్రాంతాలలో గతకొన్నేళ్ల కిందట సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో గుండ్రాంపల్లిలో 16, ఏపూర్‌లో 15 మొత్తం 31 సోలార్ దీపాలను అమర్చారు. వాటిని ఏర్పాటు చేసిన ప్రారంభంలో భాగానే పనిచేశాయి. దీంతో ఆయా గ్రామపంచాయతీలకు విద్యుత్ బిల్లుల భారం తప్పింది. కానీ అది మూణాళ్ల ముచ్చటగానే మారింది. సోలార్ వీధి దీపాల నిర్వహణ, మరమ్మతుల బాధ్యతలను చూడాల్సిన వాటర్ షెడ్ అధికారులు ఇప్పటి వరకు ఆ సంస్థ నుంచి సిబ్బంది వచ్చి సోలార్ దీపాలను పరిశీలించిన దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు, పలువురు పేర్కొంటున్నారు. అధికారులకు చెప్పినా ప్రయోజనం కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరితో సోలార్ వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. సోలార్ బ్యాటరీలను సైతం గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి పోయారు. పలు చోట్ల శిథిలావస్థకు చేరాయి.

### వినియోగంలోకి తెస్తే కొంతమేర నిధులు ఆదా....

గుండ్రాంపల్లి గ్రామపంచాయతీకి నెలకు సుమారుగా రూ. 50 నుంచి రూ.60 వేల వరకు ఏపూర్‌కి నెలకు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు విద్యుత్ బిల్లులు వస్తున్నట్లు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు చెబుతున్నారు. సోలార్ వీధిదీపాలతో గ్రామపంచాయతీలు చెల్లించాల్సిన విద్యుత్ ఎవరు పట్టించుకోకపోవడంతో కొన్ని గ్రామాల్లోని సోలార్ వీధి దీపాలు,బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారు. బ్యాటరీలు లేకపోవడంతో సోలార్ వీధి దీపాలు పనిచేయడం లేదు. ఏడాదికి ఈ విద్యుత్ బిల్లులు మొత్తంగా లక్షల్లో కట్టాల్సి వస్తోంది. దీంతో ఆ పంచాయతీలకు ఆర్థిక ఇబ్బందిగా మారింది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,చర్యలు తీసుకొని వినియోగంలోకి తీసుకొస్తే విద్యుత్ బిల్లులకు వెచ్చించే వాటిలో చాలా వరకు నిధులను ఆదా చేసే అవకాశం ఉంటుంది.

### మరమ్మతులు చేపట్టి...వినియోగంలోకి తేవాలి

**భీమిడి చిన్నవెంకట్‌రెడ్డి, గుండ్రాంపల్లి**



గుండ్రాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాల నిర్వహణ లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. వాటర్ షెడ్ పథకం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

లేదా గ్రామ పంచాయతీ వాటి మరమ్మతుల కోసం నిధులు కేటాయించి వినియోగంలోకి తేవాలి. దీంతో గ్రామ పంచాయతీ నిధులు భారం కొంతవరకు తగ్గుతుంది. మనం నిధులను ఆదా చేసినవారం అవుతాం.

# ఈగలే కదా అని.. లైట్‌గా తీసుకోవద్దు

మొదటి పేజీ తరువాయి



### దోమకాలు వ్యాధి(మలేరియా) :

క్యూలెక్స్ దోమకాటు వల్ల వచ్చే ఈ వ్యాధి. ఎవరికైనా రావచ్చు. ఈ వ్యాధి వల్ల ఎలాంటి తీవ్ర పరిణామాలకు దారి తీయనుప్పటికీ వ్యాధి గ్రస్తుల మానసిక వ్యథ, శారీరక ఇబ్బందులు ఎక్కువ. తరచూ జ్వరం రావడం, చంకల్లో, వృషణాల్లో వాపు, కాళ్లలో నీరసం, కాళ్లవాపు, ప్రత్యేకించి కళ్లు, చేతులు, స్థనాలు, జననేంద్రియాలు పాడవడం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు.

చికున్ గున్యా : చికున్ గున్యా వ్యాధి దోమల ద్వారా వస్తుంది. వైరస్ కారక దోమ పగటి పూట మాత్రమే కుడుతుంది. జ్వరం, వాంతులు, వికారంతో హఠాత్తుగా వచ్చే జ్వరం. చేతివేళ్లు, కాళ్ల నుంచి మొదలుకుని శరీరకంలోని అన్ని కీళ్లను బాధిస్తుంది. కీళ్లనొప్పుల వల్ల సరిగ్గా నిలబడలేని పరిస్థితి. జ్వరం తగ్గినా ఈ నొప్పులు ఎక్కువ కాలం ఉంటాయి. ఈ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స లేదు. లక్షణాలను బట్టి వైద్య సహాయం అందిస్తారు.

డెంగీ : ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ ద్వారా డెంగీ వ్యాధి వస్తుంది. ఆకస్మాత్తుగా వచ్చే ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్రమైన జ్వరం వస్తుంది. ఈ దోమలు పడటిపూట మాత్రమే కుడుతాయి. తీవ్రమైన జ్వరం, శరీరంపై దద్దుర్లు, చర్మం ద్వారా రక్తస్రావం, తీవ్రమైన తలనొప్పి ఉంటుంది. తగ్గినట్లుగా అనిపించి వారం, పది రోజుల్లో తిరగబెడుతుంది. చిగుళ్లు, ముక్కు, మలం ద్వారా రక్తం పోవడం డెంగీ హేమరేజ్ వ్యాధి లక్షణాలు. అయితే డెంగీ వైరస్ సోకిన అందరికీ వ్యాధి రాదు. అందువల్ల జ్వరం గురించి అంతగా భయపడాల్సిన అవసరం లేదు.

### దోమల నివారణ చర్యలు :

ఇంటి పరిసరాల్లో దోమలు పెరిగే మురుగు నీటి నిల్వలను నిర్మూలించాలి. తాగి పారేసిన కొబ్బరిబోండాలను ముక్కలుగా చేసి చెత్త కుండీల్లో వేయాలి. ఓవర్ హెడ్ ట్యాంకులు, నీటి నిల్వ పాత్రలు, ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, మట్టి కుండలు పూర్తిగా ఖాళీ చేసి శుభ్రం చేయాలి. కాల్వలో వ్యర్థాలు, చెత్త, చెట్ల కొమ్మలు వేయరాదు. వారానికి ఒకసారి పూలతొట్లల్లో, పూల కుండీల్లో నీరు మార్చాలి. నీరు నిల్వ ఉండకుండా చూడాలి. దోమలు ఇంటి లోపలికి రాకుండా కిటికీలకు సన్న జాలిని కట్టాలి. దోమ తెరలు తప్పనిసరిగ్గా వాడాలి. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలి. టైర్లు, రోడ్డుపై గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి.జ్వరం వచ్చిన వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

### జాగ్రత్తలు తీసుకోవాలి :



డా॥ఆర్.సత్యనారాయణ బీబీనగర్. దోమలు డెంగీ, మలేరియా, చికున్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వంటి ప్రాణాంతక వ్యాధులను కలుగ చేస్తాయి. అవి కుట్టాక చికిత్స చేయించుకోవడం కంటే అవి పుట్టకుండా చర్యలు తీసుకోవడమే ఉత్తమం. ప్రజలు ఇల్లు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. ఇంటి పరిసరాల్లో పనికిరాని కూలర్లు, టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ బకెట్లు, మగ్గులు దూరంగా పారవేయాలి.


# భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న, రైతులు సాగు చేసిన ఇతర పంటలను తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మూడు రోజుల నుండి కరీంనగర్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షానికి జిల్లా వ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న పంటలు నీటిలో మునిగి దెబ్బతిన్నాయని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో పంటలను పరిశీలించి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మి గణపతి శిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, కిషోర్ ఆచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవగ్రహ అభిషేకం నిర్వహించి స్వామివారిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా వద్ద ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# గంజాయి కేసులో ఐదుగురు అరెస్ట్

**– 100 గ్రాముల గంజాయి స్వాధీనం**

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో నేరేడుచర్ల పట్టణంలో మల్లికార్జున రైస్ మిల్ వెనుక భాగంలో ఉన్న వెంచర్‌లో 5 గురు వ్యక్తుల వద్ద గంజాయి కలిగి ఉండగా నమ్మదగిన సమాచారం మేరకు శనివారం రా త్రి అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు సిఐ చరమందరాజు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసులో భాగంగా అరెస్ట్ అయిన వారిలో రామచంద్ర మహారా, సునీల్ ప్రసాద్‌లు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కాగా వారు యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్‌లో పని చేస్తున్నట్లు తెలిపారు. మరో ముగ్గురిలో ధరావత్ ముఖేష్ సాదుతండ, మాలోతు సంతోష్ మీగడంపాడుతండా, రూపాయి సాయికుమార్ మంచాతండాకు చెందిన వారన్నారు. ఈ కేసులో నిందితుల వద్ద నుంచి 100 గ్రాముల గంజాయితోపాటు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



నియోజకవర్గంలో గంజాయి, డ్రగ్ స్‌పై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. పొగాకు ఉత్పత్తులు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్, ఏఎస్ఐ మీసాల సైదులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ బోనాల మహోత్సలు

**ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**



**చౌటుప్పల్, జూలై 21 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలో హైద్రాబాద్–విజయవాడ ప్రధాన రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ 19వ బోనాల మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలను డప్పు వాయిద్యాలతో ఆలయ పరిసరాల్లో ఊరేగింపు నిర్వహించి



అమ్మవారికి ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు సమర్పించారు. అదే విధంగా ఉత్సవాల్లో రెండో రోజు చండీ హోమం నిర్వహించారు. హోమంలో స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతంరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. వేడుకల్లో ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి, బుర్ర స్వామి, ముదిగొండ రమేస్, గుండు శ్రీహరి, చిట్టంపల్లి జంగయ్య, ఈడ్దుల విజయ్, గంగాధర్, గణేష్, అత్తాపురం అంజిరెడ్డి, ఇలువర్తి రవీందర్, కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, బాలగోని శ్రీకాంత్, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచు పబ్బు రాజుగౌడ్, యాదగిరి, చిట్టంపల్లి శ్రీనివాస్, బొంతల ఓంప్రకాష్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహా, చ్నెనగోని అంజయ్యగౌడ్, తదితరులున్నారు.

# సాయిమందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



*హాలియా, ప్రభాతవార్త. జూలై 21:*

హాలియాలోని షిరిడీ సాయిమందిరంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి వేడుకలకు భక్తులు భారీగా తరలిరాగా ఉదయం కాగడ హారతి అనంతరం 108 కలశాలకు పూజారులచే గణపతి, నవగ్రహ పూజ నిర్వహించి అనంతరం స్వామివారికి 108 కలశాలతో వచ్చిన భక్తులు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం



మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో స్వామివారి శోభయాత్ర శోభాయానంగా భారీ కోలాటాల నడుమ అటపాటలతో నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొన్న మహిళలకు డ్రా తీసి 21 మందికి పాలక మండలి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు, అలయ అధ్యక్షులు తేలపోలు శేఖర్, కార్యదర్శి సక్రునాయక్, కోశాధికారి శివకుమార్, జిల్లా మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, రామాలయం చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, మిట్టపల్లి వాసులు, చెరుపల్లి ముత్యాలు, వీరమళ్ల కృష్ణయ్య, అంజనేయులు, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీను, కుక్కడపు రమేష్, వీరమళ్ల శ్రీను, ఊరే వేణు, లోకనాథం, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో గ్రఫీ ఎక్స్‌ఫోకీ సభ్యులు అధికంగా హాజరు కావాలి

*హాలియా, ప్రభాతవార్త, జులై 21:*

ఫొటో గ్రఫీ ఎక్స్‌పోకీ సభ్యులు అధికంగా హాజరుకావాలని, అసొసియేషన్ ప్రవేశపెట్టిన కుటుబ భరోసాలో అందరూ విధిగా చేరాలని ఫొటో, వీడియో గ్రాఫర్స్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ అన్నారు. అదివారం ఉమ్మడి అనుముల మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ మండల సర్వ సభ్య సమావేశాన్ని హాలియాలోని అర్‌అండ్‌బి అతిథి గృహంలో మండల అధ్యక్షులు నడ్డి మల్లేష్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా గురుపౌర్ణమి సందర్భంగా గౌరవ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఐడీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు సంజీవరెడ్డి, గుండెబోయిన నాగరాజు, గడ్డమీది నాగార్జున, లింగాల సైదులు, అస్లం, గురు, రవీందర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, నవీన్, బ్రహ్మం, శ్రీరామ్‌యాదవ్, మహేష్, రామాంజి, సందీప్, శంకర్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రైటప్ః పట్టుబడిన గుట్కాలు, నిందితుడితో మఠంపల్లి పోలీసులు


**నిషేధిత గుట్కాలు పట్టివేత**



**మఠంపల్లి జూలై 21 ప్రభాతవార్త** మండలకేంద్రంలోని జాన్‌పహాడ్ రోడ్డులో రూ.50 వేలు విలువ చేసే నిషేధిత గుటా ్కలను శనివార ం రాత్రి మఠంపల్లి పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించి మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్లకు చెందిన పాన్ షాప్ యజమాని షేక్ నజీర్ ఆం ధ్రాలోని పిడుగురాళ్ల నుండి నేరేడుచర్లకు ద్విచక్ర వాహనంపై రూ.50 వేలు విలువ చేసే నిషేధిత గుట్కాలను తరలిస్తుండగా జాన్‌పహాడ్ రోడ్డులో పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు ద్వి చ క్రవాహనాన్ని ఆపి వాహనాన్ని తనిఖీ చేయగా రూ.50 వేలు విలువ చేసే నిషేధిత గుట్కాలు అతని వద్ద పట్టుబడ్డాయని, అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఊపిరి ఆడక రైతు మృతి

*మునగాల ప్రభాతవార్త:*





ఊపిరి ఆడక రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కలకోవాలో చోటుచేసుకుంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు కొమర రాజు లక్ష్మయ్య(52) మృతి చెందినట్లు చెప్పారు. లక్ష్మయ్య రోజు మాదిరిగానే వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి పనులు సాగించే క్రమంలో బోరు బావిలో మోటారు దించేందుకు గూనలు గల బావిలో దిగటంతో అందక ఊపిరి ఆడక మృతి చెందినట్లు గుర్తించి సమాచారం ఇచ్చినట్టు చెప్పారు. దీంతో హుటాహుటిన రెవెన్యూ పోలీస్ శాఖ ఫైర్ సిబ్బంది బోర్ వద్దకు వెళ్లి జెసిబి సహాయంతో మృతదేహాన్ని వెలికి తీసినట్లు చెప్పారు. మృతునికి భార్య ఉన్నారు.

# రైతులు రైతు భీమాకు ధరఖాస్తులు చేసుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త, జులై 21:*

అనుముల మండలంలో 28 జూన్ 2024 లోపు కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు , గతంలో పాసు పుస్తకాలు పొంది ఇంత వరకు రైతు భీమా చేయని రైతులు రైతు భీమాకు ధరఖాస్తులను అనుముల మండల వ్యవసాయ శాఖ ఏఈవోకు అందజేయాలని మండల వ్యవసాయాధికారి సరిత అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భీమాకు ధరఖాస్తు చేసుకునే రైతులు పట్టదారు పాస్‌పుస్తకం, అదార్ జీరాక్స్, నామిని జీరాక్స్‌లతో పాటు ధరకాస్తు ఫాంను నింపి ఇవ్వాలన్నారు. 18 జ– 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు మాత్రమే అర్హులని అగస్టు 5వ తేదీ వరకు ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. అదే విధంగా భీమా చేసుకున్న రైతు నామినీస్ ఎవరైనా చనిపోతే వారి పేరుమార్చాలన్నా ఇతర సవరణలు చేయాలన్నా ఈనెల 30వ తేదీ వరకు చేయించుకోవాలన్నారు. రుణమాఫీలో ఒక లక్ష లోపు రుణం తీసుకున్న రైతులు వారి అకౌంట్లలో జమకాకపోతే వ్యవసాయాధికారి ద్వారా జమ కాకపోవడానికి కారణం తెలుసుకునే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురుపూర్ణిమ వేడుకలు

**నడిగూడెం,జూలై21,(ప్రభాతవార్త) :**
స్థానిక షిరిడి సాయిబాబా వారి మందిరంలో ఆదివారం గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం కాగడ హారతితో కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. అభిషేకాలు నిర్వహించగా .. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం బాబా వారిని పలు రకాల పుష్పాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. తెలుగు ఉపన్యాసకులు శ్రీపాద రామచంద్రయ్య సృసంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుపూర్ణిమ ప్రాధాన్యతను, సాయబాబా జీవిత చరిత్రను వివరించారు. సాయి నామకరణం ఎలా జరిగిందో భక్తులకు తెలియజేసి అందరి ప్రశంసలను పొందారు విశ్వంలో గురువుకు మించిన వారు లేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను కలిగి ఉండాలని సూచించారు. రామచంద్రయ్య ప్రవచనాలు అందరిని ఆకర్షించాయి. విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు దోరెపల్లి శ్రీనివాసరావు కూడా గురుపూర్ణిమ ప్రాధాన్యతను తెలిపారు. ఈ సందర్భంగా సాయి సేవా సమితి సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.



ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్ధ ప్రసాదాల వినియోగం అనంతరం అన్నప్రసాద వితరణతో కార్యక్రమాలు ముగిసాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాయి సేవా సమితి తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి అధ్యక్షుడు మండల వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**కోదాడ (ప్రభాతవార్త):**
పట్టణంలోని ఆజాద్ నగర్‌లోని సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు శ్రీ సత్యసాయి సేవ సమితి నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, హారతి నివేదన, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ యోగానంద రావు, వంటిపులి శ్రీనివాస్, నాగు బండి శ్రీనివాసరావు, కుమ్మరి కుంట్ల వెంకటేశ్వరరావు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-రూరల్‌లో...**
ఆదివారం గురు పౌర్ణమి పురస్కరించుకొని మండల పరిధిలోని పలు గ్రామాలలో సాయిబాబా మందిరాలలో వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. నల్లబండగూడెం గ్రామంలో గల షిరిడి సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున నుండి భక్తులు బారులు తీరి దర్శనం చేసుకున్నారు. అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం సుమారు 9వేల మంది భక్తులకు నిర్వాహక కమిటీ వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లెల రాణి, బ్రహ్మయ్య, మాజీ జెడ్పిటీసీ మందరపు కృష్ణకుమారి, నల్లపాటి నరసింహారావు, ముండ్రా రంగారావు, వెంకటేశ్వరరావు, శరభయ్య, భక్తులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి: ఏవో

మునగాల (ప్రభాతవార్త): రైతు బీమాకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏవో అనిల్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునగాల మండలంలోని కొత్త పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. జూన్ 28లోపు కొత్త పాస్ పుస్తకం పొందినవారు ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో బీమాలో నామిని మార్పులకు ఈనెల 30లోగా దరఖాస్తులు రెవెన్యూ పరిధిలోని ఏఈవోలకు అందించాలన్నారు. 18 సంవత్సరాల నుండి 59వ సంవత్సరంలోపు రైతులు భీమాకు అర్హులు అన్నారు.

## ములుగు సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

**ములుగు, జూలై 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రేమ్‌నగర్ సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు గురువర్యులు ఆకుల రజనీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువర్యులు ఆకుల ప్రవీణ్ మాట్లాడుతూ అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించిన తల్లిదండ్రులను, గురువులను మనసులో స్మరణ చేస్తూ వారిని గౌరవిస్తూ వారు చూపిన మార్గంలో నడవడమే గురు పూర్ణిమ విశిష్టత అని ఆయన తెలిపారు. కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## అంతర్‌రాష్ట్ర రాకపోకలు బంద్

**వాజేడు,జూలై 21, (ప్రభాతవార్త):**
తెలంగాణ, ఛతీష్‌ఘడ్ అంతర్రాష్ట్ర రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. మండల పరిధిలోని టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపైకి గోదావరి వరద నీరు చేరడంతో రెండు రాష్ట్రాల రాకపోకలు నిలిచి పోయాయి. గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో టేకులగూడెం జాతీయ రహదారిపై పోలీసులు బారికేడ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. వర్షాలు కురుస్తున్నందు వల్ల గోదావరి ఇంకా పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు ఎవరూ గోదావరి వైపుగా వెళ్లవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం వెంకటాపురం సీఐ బండారు కుమార్, పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్‌లు టేకులగూడెం, పేరూరు గోదావరి పర్యావక ప్రాంతాల్లో పర్యటించి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

**గర్భిణీ స్త్రీలకు ఆస్పత్రికి తరలించిన అధికారులు :**
మండల పరిధిలోని ఎర్రగొల్ల గూడెం గ్రామంలోకి గోదావరి నీరు చేరే అవకాశం ఉండటంతో ముందస్తు గానే అధికారులు అక్కడున్నటువంటి గర్భిణీ స్త్రీలను వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని అప్రమత్తం చేస్తూ అధికారులు నిత్యం అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ స్వయంగా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ముంపు ప్రభావం ఉన్న ఇళ్లల్లో ఉన్న వారిని అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాహుల్ వర్మ, మండల పంచాయతీ అధికారి శ్రీకాంత్ నాయుడు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కుమార్, పెద్దగొల్లగూడెం కార్యదర్శి కోటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ మధుకర్ తదితరులున్నారు.





## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**నడిగూడెం,జూలై21,(ప్రభాతవార్త) :**



మండల పరిధిలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై రామాపురం చెరువు వద్ద పెద్ద బుంగ ఏర్పడింది. వర్షాలు కురుస్తుండడంతో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తం అయ్యి రాకపోకలను నిలిపివేశారు. కాలువ కట్టపై హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాలను వెళ్లకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. బుంగ పడడంతో పూర్తి స్థాయిలో మరమ్మత్తులు జరపలేదు. ఏ నేపథ్యంలో సాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేశారు. మండల పరిధిలోని ఎడమ కాలువకు నీరు చేరింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యి రాకపోకలను కాలువ కట్టపై జరగకుండా నిలుపుదల చేశారు. శాశ్వత మరమ్మత్తులు జరిపించి తిరిగి బుంగ పడకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## నిర్ణయించిన కుట్టుకూలి ఇవ్వాలి

**నడిగూడెం,జూలై21,(ప్రభాతవార్త) :**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలను కుట్టేందుకు ప్రభుత్వం ఒక్కొక్క జతకు రూ.75 ఇస్తామని నిర్ణయించిన నేపథ్యంలో అదే ప్రకారం కుట్టుకూలీ ఇవ్వాలని మహిళలు కోరుతున్నారు. స్వయం సహాయక సంఘాలకు యూనిఫాం కుట్టే బాధ్యతను అప్పగించారు. జిల్లాలోని 950 పాఠశాలల్లో 53638 మంది విద్యార్థులకు యూనిఫాం కుట్టుకూలీ రూ.26.82లక్షలు మంజూరు అయ్యాయి. ఒక్కొక్క జతకు ప్రస్తుతం కుట్టుకూలీ కింద రూ.50 మాత్రమే చెల్లించారు. దీంతో స్వయం సహాయక సంఘాల సభ్యులు నిరాశ చెందుతున్నారు. ఒక్కొక్క జతకు రూ.75 చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. మంజూరైన నిధులు విద్యాశాఖ అధికారి ఖాతాలో వేయగా .. అక్కడి నుంచి మండల సమాఖ్య ఖాతాలకు బదిలీ చేయనున్నారు. కూలీ మాత్రం ఒక్కొక్క జతకు రూ.50 చొప్పున మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని అధికారులు అంటున్నారు. మహిళా సంఘాల సభ్యులు మాత్రం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించినట్లుగా ఒక్కొక్క యూనిఫాంకు రూ.75 చెల్లించాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

## మంగపేట పోలీసుల హెచ్చరిక

### మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఎస్ఐ

**మంగపేట జూలై21 ప్రభాతవార్త** మంగపేట మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమ్తంగా ఉండాలని, గోదావరి పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు వచ్చే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ఇబ్బందులు ఉంటే మంగపేట స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆదివారం మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామాల్లో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేశారు.
మంగపేట మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల్లో పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మండలంలోని కమలాపురం గోదావరి ఇంటేక్వెల్ వద్ద , శనిగకుంట వాగు వద్ద, బొమ్మాయిగూడెం వాగు వద్ద , పొద్మూరు గోదావరి వద్ద మండలంలోని పలు ప్రాంతాల్లో మంగపేట ఎస్ఐ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న బారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తడిచిన కరెంట్ స్థంబాలను ముట్టుకో వద్దని, చేపలు పట్టడానికి గోదావరిలోకి, వాగుల్లోకి వెళ్ళ వద్దని, ఈతలకు వెళ్ళ వద్దని, వర్షాల దృష్ట్యా అవసరమైతేనే తప్ప బయటకు రావద్దని, రోడ్డు మీదుగా వరద నీళ్ళు పారుతుంటే వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు బయటకు వెళ్ళకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.





# భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



ఆలయాభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి రూ. 1లక్ష విరాళం

**చిట్యాల రూరల్, జులై 21, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం లో గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని సాయిబాబా విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. పంచామృతాలతో అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు. భక్తులచే సామూహిక సాయి సత్య వ్రతములు చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు మర్రి వెంకటేశ్వర్లు చంద్రకళ అన్నదానం చేశారు.



శాసన మండలి చైర్మన్ గుత్తా, మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

గురు పౌర్ణమి సందర్భంగా వట్టిమర్తి గ్రామ పరిధిలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు సాయిబాబాను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు చైర్మన్, మంత్రికి శాలువాలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి బాబా ఆలయాభివృద్ధికి రూ.1లక్ష విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రమణ మూర్తి, శకుంతల,రమ, హైమ, వాణి, లక్ష్మి, నర్మద రైస్ మిల్లర్స్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు తేరటుపల్లి హనుమంతు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, యిమ్మడి వెంకటేశ్వర్లు, బూరుగు కృష్ణ, కుర్రె రవి, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# వెలిమినేడులో రైతు రుణమాఫీ సంబురాలు

*చిట్యాలరూరల్, జులై 21, ప్రభాతవార్త:*

రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా తొలివిడతగా రూ.1లక్ష లోపు రైతుల రుణాలను మాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రైతులు చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రుణాలు మాఫీ చేసి సిఎం రైతు బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిర్రగోని శ్రీశైలం , పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, పాలసంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీసర్పంచ్ దేశబోయిన



మల్లమ్మ, కొంపల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, అంతటి పారిజాత నర్సింహ, అంతటి సత్తయ్య, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేశం, ఏనుగు మల్లారెడ్డి, దేవిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వి.పటేల్, నరసింహ, పద్మారెడ్డి, చింతకింది వెంకటేష్, నాగరాజు, ఎండి ఖాజా పాషా, యాదులు, బాలు, కర్ధూరి మల్లారెడ్డి, రైతులు తదితరలు పాల్గొన్నారు.

# పాదయాత్రను జయప్రదం చేయండి


*కేతేపల్లి, జులై 21,ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేడు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య కోరారు. ఆదివారం పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచి కుడి కాలువ వెంట మూసీ గురుకుల పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని అపరిష్కృతంగా ఉన్న మండలంలోని లింకు రోడ్లను బిటి చేయాలని ఇతర ప్రజా సమస్యల పరిష్కారం కోసం మూసీ దగ్గర నుంచి బొప్పారం కాసనగోడు గుడివాడ కొర్లపాడు మీదుగా కేతేపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వరకు జరిగే పాదయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల మేధావులు రైతులు వ్యవసాయ కార్మికులు మద్దతు తెలిపి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, వంగూరి వెంకన్న, సుంకర సత్తయ్య, నీలం సైదులు, గుండాల పుల్లమ్మ, పెరిక మల్లయ్య, బండమీది అంజయ్య,చెరుకు రమేష్,గోలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ల వెంకటయ్య మృతికి దైద సంతాపం

*నకిరేకల్, జూలై 21,ప్రభాతవార్త*




మండలంలోని మంగళపల్లి గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెరుమాళ్ళ వెంకటయ్య గుండెపోటుతో అకాలమరణం చెందగా టిపిసిసి నాయకులు దైద రవీందర్ వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బచ్చుపల్లి పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి మునీందర్‌రావు,మంగళపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ శాఖ బాధ్యులు పూల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మయ్య,ఇలీ ఎంపీటీసీ గుండాల నాగయ్య, గుండాల సోమయ్య, పెరుమాళ్ళ నాగయ్య, కోప్పు సైదులు, నరేష్, నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి

**12 మీటర్లకు చేరిన నీటి మట్టం**

**వాజేడు,జూలై 21, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి భారీగా నీరు చేరడంతో మండల పరిధిలోని పేరూరు వద్ద 12 మీటర్ల కు చేరింది. మండలం లోని పలు కాజ్‌వేల పైకి గోదావరి వరద నీరు చేరడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు, చంద్రుపట్ల రహదారి, గుమ్మడి దొడ్డి , వాజేడు కాజ్‌వేలపైకి నీరు చేరడంతో ఆయా గ్రామాలకు మండల కేంద్రంతో రాకపోకలు నిలిచిపోయాయి. పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది.



# రైతుభీమా కొరకు దరఖాస్తులు

*కేతేపల్లి, జులై 21, ప్రభాతవార్త:*

2024 సంవత్సరానికి సంబంధించి రైతు భీమా కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. 28.06.2024 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి ఆధార్‌కార్డు ప్రకారం 14.8.1965 నుండి 14.8.2006 సంవత్సరాల మధ్య జన్మించి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు అందరూ కూడా కేతేపల్లి, భీమారం, ఇప్పలగూడెం గ్రామంలో ఉన్న రైతు వేదికలలో వ్యవసాయం విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్క దరఖాస్తులను స్వయంగా పట్టాదారు (రైతు) వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా వ్యవాసాయ శాఖ తరపున తెలియజేయడం జరుగుతున్నది. గతంలో భీమా చేయించుకోని నామిని మార్చుకో తలచిన వారు కూడా స్వయంగా వచ్చి తమ దరఖాస్తులు సమర్పించగలరు. రైతు భీమా కొరకు కావాల్సిన పత్రాలు రైతు పట్టాదారు పాస్‌పుస్తకం, భీమా చేయించుకునే రైతు ఆధార్‌కార్డు నామినీ ఆధార్‌కార్డు తీసుకురాగలరని తెలిపారు. భీమా చేయించుకునే రైతు తప్పనిసరిగా రావాలి చివరి తేది 05.8.2024 తెలిపారు. రైతు రుణమాఫీ 2024 ఒక లక్ష రూపాయల లోపు రుణమాఫీకి అర్హత కలిగి ఉండి ఇప్పటి వరకు రుణమాఫీ కాని రైతులు నేడు మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సంప్రదించగలరని ఎంఈవో బి. పురుషోత్తం తెలిపారు.

# శ్రీకృష్ణ మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

*చిట్యాల రూరల్, జులై 21, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామంలోని ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పంచామృత అభిషేకాలు, అర్చనలతో పాటు హోమం కార్యక్రమాలు నిర్వహించారు. పూజలలో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వహకుడు పామనగుళ్ళ వెంకటేశ్వర్లు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్, ఫణి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబాను దర్శించుకున్న డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల

*నకిరేకల్, జూలై 21,ప్రభాతవార్త*



గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని ఐశ్వర్య సాయి మందిరం లో షిరిడి సాయిబాబాను నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, టిపిసిసి నాయకులు దైద రవీందర్‌లు దర్శించారు. ఈసందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్‌లు గాజుల సుకన్య శ్రీనివాస్,చగొని అఖిలలక్ష్మణ్,యాసారపు లక్ష్మి, మెరెడ్డి ప్రవీణ్‌రెడ్డి,ముద్దం విజయ్,అల్లి అంజన్‌కుమార్ యాదవ్,కదిర రమేష్ పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్సీకి సీపీఎం వినతి



*బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :* 174సర్వే నంబర్‌లో గుడిసెలు వేసుకున్న పేదలందరికి ఇండ్లపట్టాల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవాలని, వారికి పట్టాలు ఇచ్చి సహకరించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సీపీఎం నాయకులు ఆదివారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సీపీఎం బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి సుంచు విజేందర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న కొమురవెల్లి నుంచి జనగామకు వస్తున్న సందర్భంగా బచ్చన్నపేటలో సీపీఎం బృందం మల్లన్నను కలిసి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన మల్లన్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి గుడిసెవాసులకు పట్టాలు వచ్చే విధంగా సహకరిస్తానని తెలిపారన్నారు. అదేవిధంగా గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులకు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం ఎన్నికల ముందుఇచినచన మాట సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఐదులక్షలు, సొంత ఇంటిస్థలం ఏలని వారికి ఇంటి స్థలంతోపాటు ఐదు లక్షలు ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాల న్నారు. అక్రమంగా పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరారు. కార్య క్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, పర్వతం నర్సింహులు, కడకంచి బాలరాజ్, చింతల కరుణాకర్, సమ్మయ్య, కనకయ్య పాల్గొన్నారు.

## శాఖాంబరీ దేవీ అలంకరణలో చండికా అమ్మవారు

### -శ్రీసోమేశ్వర ఆలయంలో ఘనంగా శాఖాంబరీ ఉత్సవాలు



*పాలకుర్తి, జూలై 21 ప్రభాతవార్త :* పాలకుర్తి మండలకేంద్రంలో ప్రముక పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీచండికా అమ్మవారి దేవాలయంలో పార్వతీదేవి శాఖాంబరీ దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి శాఖాంబరీ దేవి చివరిరోజు సందర్భంగా సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, శ్రీసూక్త పూజా విధానముగా విశేష అలంకరణ, సుమారు మూడుక్వింటాళ్ల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని శాఖాంబరీ దేవీగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు, వరంగల్ భద్రకాళి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో అత్యధికంగా చిల్పూర్‌లో 32.4మి.మీటర్ల వర్షపాతం

### - అత్యల్పంగా నర్మెట-2.2మి.మీటర్ల వర్షపాతం

*జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :* జనగామ జిల్లాలో గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడ ఓ మోస్తరుగా వర్షపాతం నమోదైనా కొన్నిచోట్ల వర్షపాతం చాలా తక్కువగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం వాతావరణ శాఖ అధికారులు సూచించిన విధంగా జనగామ జిల్లాలో అత్యధికంగా చిల్పూరులో 32.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా నర్మెటలో 2.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షపాతం నమోదు వివరాలు అధికారులు తెలిపినప్రకారం ఇలా ఉన్నాయి... చిల్పూరు-32.4మిల్లీ మీటర్లు నమోదు కాగా, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 30.2మి.మీ., జఫర్‌గడ్-29.4మి.మీ., పాలకుర్తి-19.6మి.మీ., దేవరుప్పుల-18.4మి.మీ., జనగామ- 16.4మి.మీ., బచ్చన్నపేట- 15.6మి.మీ., లింగాలఘణపురం-14.2మి.మీ., కొడకండ్ల- 13.8మి.మీ., రఘునాథ పల్లి 13.4మి.మీ., తరిగొప్పుల-10.2మి.మీ., నర్మెట-2.2మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా, జిల్లా వ్యాప్తంగా మొత్తం 215.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## ఎలక్ట్రిక్ వెహికిల్స్ షోరూమ్‌ను ప్రారంభించిన ఝాన్సీరెడ్డి



*పాలకుర్తి, జూలై 21 ప్రభాతవార్త :* పాలకుర్తి మండలకేంద్రంలో పట్టణాల నుంచి పల్లెల వరకు పెట్రోల్, డీజిల్ వాహనాలను తలదన్నే రీతిలో అన్నిసౌకర్యాలతో ఎలక్ట్రికల్ వెహికిల్స్ ముందుకు దూసుకపోతున్నాయి. అందులో భాగంగానే మండలకేంద్రంలోని విస్నూరు రోడ్‌పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడీఎంఎస్ ఎలక్ట్రికల్ వెహికిల్స్ షోరూం ను కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పార్టీ ముఖ్యనాయకులు, యూత్‌నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా జనగామ కర్ణాకర్ రావుకు పూర్వ విద్యార్థుల సన్మానం



*కాటారం, జూలై 21, ప్రభాతవార్త* గురు పౌర్ణమి సందర్భంగా కాటారంలోని ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కర్ణాకర్ రావుని స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కాటారం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు కొట్టే సతీష్, పొన్నం సుమన్, కదారి విక్రమ్, పసుల కృష్ణంరాజు, జంగిల్ సాయి, పసుల సందీప్ మొదలైన వారు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జీవితంలో ఉపాధ్యాయుల కృషిని గుర్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్తులో తల్లిదండ్రులతో పాటు గురువుల కృషి ముఖ్యమైనదని స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కొట్టే సతీష్ తెలిపారు.

## చెరువును తలపిస్తున్న కాలనీ..!

*తరిగొప్పుల, జూలై 21 ప్రభాతవార్త :*



రెండుమూడు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షానికి చెరువులు,కుంటలలో నీరులేకున్నా మాత్రం పలు కాలనీలు మాత్రం చెరువులు, కుంటలను తలపిస్తున్నాయి.... తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లి గ్రామంలోని ఏడవ వార్డులో కొద్దిపాటి చిరుజల్లులకే వరదతో కాలనీ మొత్తం నిండిపోతుందని, గత కొద్ది సంవత్సరాలుగా ఈవిధంగానే జరుగుతుందని, ఈవిషయమై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా అధికారులు చోద్యంచూస్తున్నారు కానీ పట్టించుకోలేదన్నారు. రెండుమూడు రోజులు భారీ వర్షాలు ఉండడం వల్ల కాలనీ వాసులు ఇళ్లలోకి నీళ్ల వస్తాయని భయాందోళనకు గురవుతున్నారు. ఈవర్షం పునీటితోపాటు పాములు తేళ్లు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని, అధికారులు స్పందించి కాలనీ సమస్యను వెంటనే తీర్చాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని వినతి

*బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంతోపాటు కొద్వటూరు సిద్దులగుట్టను ప్రభుత్వపరంగా అభివృద్ధిచేసి నిధులు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా పర్యటనలో డీసీసీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పర్యటన నేపథ్యంలో భాగంగా తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కోఆర్డినేటర్, టీం సీనియర్‌నాయకుడు తుప్పతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం అందచేశారు. దీనికి ప్రతిగా మల్లన్న స్పందించి తప్పకుండా బచ్చన్నపేటకు జూనియర్ కళాశాల మంజూరుతోపాటు సిద్దులగుట్ట అభివృద్ధికోసం పాలకమండలిలో ప్రస్తావించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తీన్మార్ మల్లన్నటీం జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, నాయకులు చిర్ర వీరస్వామి, గండి ప్రవీణ్, ఆత్మకూరి సునీల్‌కుమార్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్‌పట్ల తస్మాత్ జాగ్రత్త..!

### - సీఐ రఘుపతిరెడ్డి



*జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :* వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ సీఐ రఘుపతిరెడ్డి సూచించారు. ఈసందర్భంగా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదన్నారు. అలాగే విద్యుత్‌లైన్‌కు చెట్టుకొమ్మలు తగిలితే సంబంధిత సిబ్బందికి తెలియచేయాలన్నారు. పార్కులలో గానీ గ్రౌండ్‌లో గానీ విద్యుత్‌స్తంభాలను ముట్టుకోవద్దని తెలిపారు. క్లాసురూంలో ఉన్న స్విచ్‌బోర్డులను తడిచేతులతో ఎట్టిపరిస్థితుల్లో ముట్టుకోరాదన్నారు. ఆరుబయట వెలుగుకోసం పెట్టిన లైట్లు నీటితో తడవకుండా జాగ్రత్త వహించాలని, కరెంటుకు సంబంధించిన వస్తువులను తడిచేతులతో అసలు ముట్టుకోవద్దన్నారు. ఎవరూ కూడా కరెంటు వస్తువులవద్దకు రాకుండా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఉతికిన బట్టలను ఇనుప తీగలపై ఆరవేయకూడదని, గాలి దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను కూడా ముట్టుకోవద్దన్నారు. అలాగే కరెంటు లైన్‌కింద సెల్‌ఫోన్ మాట్లాడకూడదని తెలిపారు. ఇంటిలోనికి వచ్చే విద్యుత్ సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయినచో వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలన్నారు.

## చెరువులు నిండక రైతన్న ఆందోళన

*తరిగొప్పుల, జూలై 21 ప్రభాతవార్త :* కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో ముంపుకు గురవుతున్న ప్రాంతాలు ఉండగా జనగామ జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల అక్కడక్కడ చెరువులు కుంటలు కొద్దిమాత్రం నిండినా తరిగొప్పుల మండలకేంద్రంలోని పెద్దచెరువు, గొల్లకుంట చెరువు పరిసర గ్రామాల చెరువులలో కొంతమేరైనా నీరు చేరకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. రెండుమూడు రోజులుగా కురుస్తున్న తేలికపాటి వర్షానికి భూమి తడిగా మారిందే తప్ప చెరువులు, కుంటలలో నీరు నిల్వ ఉన్నదన్న భరోసా, భూగర్భజలాలు పెరిగాయన్న ధీమా లేదని రైతులు వాపోతున్నారు. వరుణదేవుడు కరుణించి కుంభవర్షం కురిపించి చెరువులు, కుంటలు నింపి మత్తడులు పడి పరవశింపచేయాలని మండల రైతన్నలకు వేడుకుంటున్నారు.



# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



జిల్లాలో గత వారం రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. గ్రామాలు, మున్సిపాలిటీలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. డిపిఓ, ఎంపిడివోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధి కారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు చెరువులు పరిశీలించాలి. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకెపి సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సంద ర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకొని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ సిబ్బంది ఏఈలు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలి. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. ఈఈల ద్వారా నివేదికలను సమర్పించాలి. గోదావరి వరద మట్టం పెరుగుతోందని, అందుకే మేడిగడ్డ ఈఈ వరద ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారులు గుర్తించాలి. సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి. వైద్య శాఖ పని చాలా ముఖ్యమని జిల్లా వైద్యాధికారి, సిబ్బంది మరియు ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి. వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్ట మైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# భారీవర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :*



జిల్లాలో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం నమోదు కాకపోయినా ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్‌రూం నెంబర్ 9052308621 ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో భారీవర్షాలు పడే అవకాశం ఉన్నందున వరదల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువుకట్టలు కుంటలు తెగిపోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువులపై నీటి పారుదల శాఖ, రెవెన్యూశాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వరదలతో వాగులు, వంకలు పొర్లుతుండడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వంటివి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా ప్రాంతాలలో సిబ్బందికి విధులు కేటాయిస్తు ప్రజలను అటువైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలుజరిగే అవకాశం ఉన్న ప్రనతీ ప్రాంతంపై అధి కారులు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు వరదలపై అవగాహన కల్పించా లన్నారు. అవసరమైన చోట హెచ్చరికలు జారీ చేయాల న్నారు. వాతా వరణ శాఖ అధి కారులు జారీచేసేహెచ్చరికలను పాటిస్తూ ఎప్పటికప్పుడు అధి కారులు క్షేత్రస్థాయిలో అప్ర మత్తంగా ఉండా లన్నారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయే అవకాశం ఉన్న శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి వాటిని ఖాళీ చేసే విధంగా హెచ్చరికలు జారీచేయాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలని అధి కారులను ఆదే శించారు. వర్షాల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా తాగునీరు, కలుషితం కాకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్య వేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఆలర్ట్

*హన్మకొండ, జూలై 21, ప్రభాతవార్త*



జాతీయ రహదారిపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌక ర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని ముఖ్యంగా వాగులు వంకలు



పొంగిపొర్లుతున్నాయని ఎవ్వరూ కూడా చేపలవేటకు వెళ్లవద్దని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం అప్ర మత్తమైన లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని జిల్లా అధికారులు ఎప్పటి కప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.

ప్రాంతాలు జలమయమయ్యి ప్రాణనష్టం జరిగింది. అటువంటి ఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండా ఉండేందుకు మంత్రి సీతక్క ముందు జాగ్రత్తగా జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి వరద ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించే కార్యక్రమాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేశారు. ములుగు మండలంలోని జాకారం గుట్ట దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను జోరువానలో మంత్రి సీతక్క పర్యవేక్షించారు. అక్కడ వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ గత 3రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



## అలుగు వాగును పరిశీలించిన అదనపు కలెక్టర్

*కాటారం, జూలై 21, ప్రభాతవార్త*




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని అలుగువాగును జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోలెవల్ కాజ్వేలపై నుండి భారీగా వరద నీరు ప్రవహిస్తుందని అన్నారు. కావున ప్రయా ణికులు, సమీపంలో ఉన్న గ్రామ ప్రజలు దాటేందుకు ప్రయత్నం చేయ వద్దని సూచించారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే సంబంధిత అధి కారులను సంప్రదించాలని తెలిపారు. వారితో పాటు మండల పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి బేరెల్లి కరుణాకర్, సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్ తీవ్రతపై అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన...

**-మానేరు పరివాహక ప్రాంతం పరిశీలన...**

**-అప్రమత్తంగా ఉండాలని అధికారుల ఆదేశం**

*మల్హర్‌రావు, జూలై 21, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా అల్పపీడన ద్రోని ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు ఆదివారం మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, మానేరు ఉధృతి మరియు వివిధ వాగుల, చెరువుల ప్రస్తుత నీటిమట్టాలపై అధికారులతో కలిసి పరిశీలించారు. మానేరు పరివాహక ప్రాంతమైన తాడిచర్ల, మల్లారం, పీవీ నగర్, వల్లెంకుంట గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్రమంగా మానేరు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. అదేవిధంగా పెద్దతూండ్ల ఊర చెరువును, మల్లారం ఆరే వాగు, కొయ్యూరు బొగ్గుల వాగు, వల్లెంకుంట ఊర చెరువులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో గ్రామ, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో, వాగులలో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని గ్రామాలలో శానిటేషన్ పనులు నిర్వహించి వైరల్ ఫీవర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, ఎంపీఓ విక్రమ్ కుమార్, ఇరిగేషన్ ఇఇ రంజిత్ మరియు వివిధ గ్రామల పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా, మండలాల ప్రజావాణి రద్దు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

నిరంతరాయ వర్షాలు వల్ల జిల్లాలోని గోదావరి, చెరువులు, వాగులు పొంగి పొర్లుతున్నందున అధికారులు అత్యవసర విధుల్లో నిమగ్నమై ఉన్నందున నేడు సోమవారం జిల్లా, మండల స్థాయిలో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి రావొద్దని ఆయన సూచించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు వారిని నిర్దిష్ట మండలాల్లోనే ఉండి మండల స్థాయిలో వివిధ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# రెండో విడత రుణమాఫీ ప్రక్రియ మొదలు పెట్టాం

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలు రైతులంతా సంతోషంగా ఉన్నారని రెండో విడత రుణమాఫీ ప్రక్రియ మొదలు పెట్టామని త్వరలోనే విజయవంతంగా రుణమాఫీ ప్రక్రియ పూర్తవుతుందని రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ పోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురుపూర్ణిమ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర ప్రజలకు నల్గొండ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. గురుపూర్ణిమను పురస్కరించుకొని ఆదివారం ఆయన నల్గొండ పట్టణంలోని రామగిరిలోని సాయిబాబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని ఇందులో భాగంగా రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ కింద 32వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను లక్షంగానే పాలన కొనసాగుతుందన్నారు. త్వరలోనే నిరుద్యోగుల సమస్య నేరవేరుతుందన్నారు. రామగిరి దేవాలయ అబివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భక్తులకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నల్గొండ జిల్లాతో పాటు నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి ఇతర ప్రజాప్రతినిధులు ఆర్డిఓ రవి, డిఎస్పి శివరాంరెడ్డి, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.





# సమాజ రుగ్మతులకు బుద్దుని బోధనలే శరణ్యం

## టూరిజం చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

**నాగార్జునసాగర్, జూలై 22, ప్రభాతవార్త:** సమాజంలోని సమస్యలకు బుద్దుని బోధనలే శరణ్యమని తెలంగాణ టూరిజం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. అదివారం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో జరిగిన ధర్మచక్ర పరివర్తన దినోత్సవ సభలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బుద్ధవనాన్ని ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దానున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ సంతోషం అనేది సంపద వలన రాదని, బుద్దుడు బోధించిన జీవన విధానం వలన వస్తుందని అన్నారు. అచార్య నాగార్జునుడు నడయాడిన నాగార్జునసాగర్ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్దిష్ట తీర్మార్కు బుద్దవనం అసియా ఖండంలోనే అతిపెద్దదన్నారు. ప్రస్తుత అకర్షణలకు మరిన్ని హంగులు కల్పించి దేశంలోనే కాకుండా విదేశాల నుంచి అధిక సంఖ్యలో బౌద్ధ పర్యాటకులను రప్పించే విధంగా తనవంతు సహకారం అందిస్తానని శాసన సభ్యులు జయవీర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న భూటాన్ దేశపు మాజీ విద్యాశాఖమంత్రి ఠాకూర్ ఎస్.పాండ్యన్ తన కీలకోపాన్యాసంలో హ్యాపీనెస్ ఇండెక్స్‌లో భూటాన్ ప్రపంచంలోనే అగ్రశ్రేణి దేశంగా ఉండడానికి బుద్దుడు బోధించిన సామాజిక అర్థిక విధానాలే కారణమని స్థూల జాతీయోత్పత్తి వేగంగా పెరగడానికి భూటాన్ ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు. బుద్దుని బోధనలు పాఠ్యాంశాలలో చెప్పాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, కోరికలను అదుపు చేసుకుంటే అనందం దానంతట అదే లభిస్తుందని అది పూర్తిగా మన చేతుల్లోనే ఉందని వారు తెలియజేశారు. అనంతరం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్ష్వాకుల కాలంలో శ్రీ పర్వత విజయపురిలో విలసిల్లిన బౌద్ధ సంస్కృతిని తెలియజెప్పడానికి 274 ఎకరాలలో ప్రభుత్వం బుద్ధవనాన్ని అభివృద్ధి చేసిందని అన్నారు. తెలంగాణ బౌద్ధ పర్యాటక వలయం టూరిజం స్యూట్‌లో బుద్ధవనం ప్రత్యేక అకర్షణమవుతుందన్నారు. అచార్య సిద్ధార్థుడు బుద్దుడు అయిన తర్వాత తాను కనుగొన్న అత్యాలను అర్య చతురాస్య సత్యాలు, అర్య అష్టంగా మార్గం, మధ్యేమార్గం, పర్యావణ సంబంధాలపై అయన చేసిన తొలి ప్రసంగాన్ని దర్మచక్ర ప్రవర్తన అంటారని ప్రతి అషాడ పూర్ణిమాలను, ధర్మ చక్ర దినోత్సవాలను ఈ రోజు బుద్ధవనంలో జరుపుకుంటున్నామని ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో మైసూరు సమీపంలోని జైలు కుప్పే సెరామి బౌద్దారామం, సికింద్రాబాద్‌లోని మహ్యాబోధి బుద్ద విహార్ నుంచి వచ్చిన బౌద్ద బిక్షువులు బుద్దుని పాదాల వద్ద అచార్య నాగార్జునని పాదాల వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ప్రత్యేక పూజలు ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమానికి అమెరికా నుంచి వచ్చిన ప్రముఖ సితార్ విద్వాంసుడు డాక్టర్ మధు సారధి నడూరి సీతార్ విద్వాంస కచేరి అహుతులను అలరించింది. ఈ కార్యక్రమం మహాస్పూరంలోని బౌద్ధ మందిరం బుద్దుని దాతు పేటికల సందర్శన అనంతరం కార్యక్రమం ముగిసింది.





# చిత్తడి మయంగా మారిన రహదారులు

**నడిగూడెం, జూలై 21, ప్రభాతవార్త :** రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో అంతర్గత రహదారులన్ని చిత్తడిమయంగా మారాయి. సీసీ రోడ్లను నిర్మించినప్పటికి డ్రైనేజీ వ్యవస్థ మంచిగా లేకపోవడంతో రోడ్లపైనే నీరు నిల్వ ఉంటుంది. సదరు నీరు తొలగించే సరికి రోజులు పడుతుంది. అంతేకాకుండా మెటల్ అంతర్గత రహదారులపై గుంతలు పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రి వేళల్లో ద్విచక్రవాహన చోదకులు కింద పడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామాల్లో 80 శాతం మేరకు సీసీ రోడ్లను నిర్మించారు. అయినప్పటికి రహదారులకు ఇరువైపులా సక్రమంగా మురుగు కాలువలు నిర్మించకపోవడంతో నీరు నిల్వ ఉంటుంది. అంతర్గత మెటల్ రహదారుల పరిస్థితి కూడా అధ్వానంగా తయారైంది. భారీ వర్షాలు కురిస్తే మరింత ఇబ్బంది కలుగనుంది. మండలంలోని నడిగూడెం, సిరిపురం, రామాపురం, తెల్లబెల్లి, వల్లాపురం, బృందావనపురం, తదితర గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో వర్షాలు వచ్చినప్పుడెల్లా మురుగు నీరుతో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పురస్కారాల స్వీకారం



**చండూరు, 21జులై, ప్రభాతవార్త:** వాసపౌర్ణమి సందర్భంగా ఆదివారం కర్నూల్‌లో నిర్వహించిన హిందూ ఉపాద్యాయ సమితి వ్యాస మహర్షి జాతీయ పురస్కారాలను చండూరు మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు తెలుగు ఉపాద్యాయులు చండూరు సాహితీ మేఖల సభ్యులు సుధీర్‌బాబు, డాక్టర్ సచ్చిదానందం, నిర్మలానందంలు స్వీకరించారు. తెలుగు ఉభయ రాష్ట్రాలకు చెందిన పలువురు ఆధ్యాత్మికవేత్తలు హిందూ ఉపాద్యాయ సమితి జాతీయ అధ్యక్షులు దేగల మహేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇడుకోజు రాఘవేంద్రచారి, కర్నూలు మాజి ఎంపి టిజి వెంకటేష్, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు సుచరిత, కర్నూలు ఎమ్మెల్యే టిజి భరత్ కార్యక్రమానికి హాజరయ్యారు. వీరు ముగ్గరికి తెలుగు భాషా ఉపాద్యాయులుగా జాతీయవాద, ఆధ్మాత్మిక సేవలకుగాను ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా సాహితీ మేఖల అధ్యక్ష కార్యదర్శులు అంబటిపూడి సుబ్రమణ్యం శాస్త్రి, పున్న అంజయ్య, మంచుకొండ చిన్న భిక్షమయ్య, చండూరు హైస్కూల్ ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం, పలువురు ఉపాద్యాయులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# రోడ్డుకు మోక్షం ఎప్పుడో...

## ...తెల్దేవరపల్లి రోడ్డు, నక్కలగండి ప్రాజెక్టు సమీపంలో



**చందంపేట, 21జులై, ప్రభాతవార్త:** చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి నక్కలగండి ప్రాజెక్టు సమీపంలోగల రోడ్డు అద్వాన్నంగా మారింది. అడుగడుగునా గుంతలు పడి ప్రయాణానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో దేవరకొండ నుండి బయలుదేరి కోరుట్ల నుండి తెల్దేవరపల్లి వరకు రోడ్డు వేయడానికి తవ్విన రోడ్డు నెలలు గడుస్తుందని కానీ ,రోడ్డు నిర్మాణం మాత్రం చేపట్టలేదు. వర్షాకాలం వస్తే గుంతలో నీరు చేరి, బురదమయంమై ప్రయాణానికి అసౌకర్యంగా మారి, ప్రమాదాలకు దారి తీస్తుంది. ఈ రోడ్డు వెంట ప్రయాణం చేయాలంటే ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ ప్రాంతంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన సందర్భంలో ప్రజలు రోడ్డు బాగు చేయాలని కోరగా, నెలరోజుల్లో పూర్తి చేస్తామని చెప్పినా నేటికి రోడ్డు పరిస్థితి మారలేదు, మరమ్మత్తులకు నోచుకోలేదు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారలు ఈ రోడ్డు వేయించాలని తమ ఇబ్బందులను తొలగించాలని ఈ ప్రాంత ప్రజలు వేడుకొంటున్నారు.

# ప్రజా వాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త, జులై 21:** అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల ఎంపీడీవో సుజాత తెలిపారు. ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజలు గృహాజ్యోతి, గ్యాస్ కనెక్షన్, ఫించన్లు, వ్యవసాయానికి సంబంధించిన ధరఖాస్తులను చేసుకోవచ్చని తెలిపారు. మధ్యాహ్నం నుండి ధరఖాస్తులను పరిశీలన వీలు అయినంత వరకు మండల స్థాయిలోనే పరిష్కరించనున్నటులన తెలిపారు. పరిష్కరించలేని ధరఖాస్తులు వారికి పూర్తి వివరాలు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ధరఖాస్తులను ఉదయం 10.30 గంటల నుంచి 1 గంట వరకు స్వీకరించి 1 గంట నుంచి 2 గంటల వరకు ధరఖాస్తులను పరిశీలించనున్నట్లు ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జ్ఞాన జన్మను ప్రసాదించేది గురువు

## విద్యా సంపద శిష్యులకు అంకితం

## శిష్యులపైనే ఆధరా అభిమానులు చూపనున్న గురువులు

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరాల్లో అభిషేకాలు, అన్నదానాలు

## ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

ప్రభాతవార్త, సూర్యాపేట:

గురువు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించేవాడు. హిందూమతంలో గురువును భగవంతునికి భకక్తునికి మధ్య సంధానకర్తగా భావిస్తుంటారు. గురువులు తమ దగ్గర ఉండే విద్యా సంపద, శక్తియుక్తులన్నిటిని శ్రద్ధాశక్తులు వినయ విధేయతలు కలిగిన సద్గుణవంతులైన శిష్యులకు ధారపోస్తారు. రక్త సంబంధితులైన కుటుంబ సభ్యులపై కంటే విజ్ఞానాన్ని కలిగి ఉంటారు. తమకంటే గొప్పవారు కావాలని మంచి విజ్ఞానాన్ని శిష్యులు సంపాదించుకోవాలని గురువులు భావిస్తుంటారు. నిరంతరం శిష్యుల అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటారు. అవతార పురుషులైనా శ్రీరామచంద్రమూర్తి, శ్రీ కృష్ణుడు వంటి వారు కూడా వశిష్ట, విశ్వామిత్ర, సంధి పని మహర్షి వంటి గురువుల నుండి విద్యా రహస్యాలను పొందారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కీర్తి ప్రతిష్టలు పొందాలంటే, ఆ స్థాయికి శిష్యులు ఎదగడం వెనకాల గురువుల పాత్ర ఎంతగానో ఉంటుంది. గురువులు జ్ఞాన ధనులు, త్యాగమూర్తులు శిష్యులకు విజ్ఞానాన్ని పంచా3లని కోరుకుంటారే తప్ప మరొకటి కాదు. తమకంటే గొప్పవారు కావాలని, విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో తమ శిష్యులు గుర్తింపు తెచ్చుకోవాలని గురువులు కోరుకుంటారు. ఐదవ వేదంగా ప్రసిద్ధికెక్కిన మహాభారతాన్ని 18 మహా పురాణాలను, 545 బ్రహ్మ సూత్రాలను రచించి వేద విభాగాన్ని చేసిన వేద వ్యాస మహర్షి ఆషాడ మాసంలో పౌర్ణమి జన్మించారు. ఆయన జన్మదినోత్సవాన్ని గురు పూర్ణిమగా జరుపుకుంటారు. జ్ఞాన సముద్రంగా పేర్కొనదగిన వ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని గురు పూర్ణిమగా జరుపుకోవాలని పూర్వీకులు నిర్ణయించగా ప్రతి సంవత్సరం శ్రీ శిరిడి సాయిబాబా మందిరాలలో ఈ వేడుకలు అత్యంత ఘనంగా భక్తుశ్రద్ధులతో జరుపుకుంటున్నారు. అంధకారాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించటమే గురు పదానికి అర్ధంగా పేర్కొంటారు. జ్ఞాన జన్మను ప్రసాదించే గురువును ఎంత మెచ్చుకున్న, పూజించిన తక్కువ అనే చెప్పాలి. విలువైన జ్ఞానాన్ని అందిస్తే శిశష్యులు అందనంత ఎత్తుకు ఎదిగేలా చేసేది గురువులు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆదివారము గురు పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలో ఆయా గ్రామాల్లో, మండల కేంద్రాల్లో, పట్టణ కేంద్రాల్లో శ్రీ షిరిడి సాయిబాబా మందిరాలలో గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని కన్నుల విందుగా తిలకించి సాయిబాబా కృపకు పాత్రులయ్యారు. ఉదయం ఐదు గంటలకు కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభించారు. అభిషేకాలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బాబా వారిని పుష్పాలతో అలంకరించారు. సత్సంగ కార్యక్రమాలు నిర్వహించి గురు పూర్ణిమ ప్రాధాన్యతను, సమాజంలో గురువులు నిర్వహిస్తున్న పాత్ర శిష్యుల అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని సత్సంగం కార్యక్రమం ద్వారా భక్తులకు వివరించారు. గురువులను సన్మానించారు. తీర్ధ ప్రసాదాలను అందజేయడంతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సూర్యాపేటలో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పూర్ణిమ వేడుకల్లో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. అభిషేకాలు, పూజల అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. సమాజంలో గురువులకున్న ప్రాధాన్యత, గుర్తింపు వివరించారు. అదేవిధంగా సూర్యాపేటలో గురు పూర్ణిమ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పాల్గొన్నారు. గురువు దైవంతో సమానమని అన్నారు. నల్గొండ, మిర్యాలగూడ, నకిరేకల్, హుజూర్నగర్, కోదాడ, తుంగతుర్తి, నాగార్జునసాగర్ తదితర నియోజకవర్గాల్లో శిరిడి సాయిబాబా మందిరాలు గురు పూర్ణిమ వేడుకల్లో భాగంగా భక్తులతో పోటెత్తాయి. ఆలయ కమిటీల సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. గురువులు, ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురు పూర్ణిమ, వ్యాస పూర్ణిమ అని పిలుస్తారు. గురుపూజోత్సవం జరిపి గురువులకు ఆకనుకలు బహుమతులు సమర్పించారు. గురువుల ఆశీర్వాదము తీసుకున్నారు. వేద కాలపు సంస్కృతిని నాలుగు వేదాల్లో ఆయన సంకలనం చేసిన తర్వాత వేద వ్యాసుడుగా పిలవడం ప్రారంభించారు. పలు షిరిడి సాయిబాబా మందిరాల్లో మూడు రోజులపాటు ఈ వేడుకలు నిర్వహించారు. జ్ఞాన జ్యోతిని అందించేది గురువని శ్రీ సత్య సాయి ధ్యాన మండలి యోగా గురువు గుంటి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట పట్టణంలో దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో గురు పూర్ణిమ సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. గురువుల మాటలు శాసనంగా భావించాలన్నారు. పలుచోట్ల పేదలకు వస్త్రధానాలు, అన్నదానాలు చేశారు. శ్రీ శిరిడి సాయిబాబా సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, పేదవారికి అండగా ఉండి వారి అభివృద్ధికి పాటుపడాలని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొని భక్తులకు సూచనలు చేశారు. సేవ చేసే భాగ్యము అందరికీ కలగదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాబా ప్రనవచాలను పాటిస్తూ మానవ జన్మను సార్ధకం చేసుకోవాలని పేర్కొన్నారు. గురువు విశ్వవ్యాప్తంగా వ్యాపించి ఉన్నందున వారి విద్యా బోధనలను మెదడుకు ఎక్కించుకొని విజ్ఞారనాన్ని పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని అన్నారు. నేటి సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న గురువుల సేవలు ఎన్నటికీ మరువలేనివని, వారికి ఎంత ఇచ్చిన, ఏమి చేసినా రుణము తీర్చుకోలేమని అందుకే సమాజంలో గురువులకు ప్రథమ స్థానం కల్పించారని అన్నారు.







# స్థానిక ఎన్నికల్లో చింతపల్లి మండలంలో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేయాలి



చింతపల్లి, 21జులై, ప్రభాతవార్త:

స్థానిక ఎన్నికల్లో చింతపల్లి మండలంలో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు అన్నారు. మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన చెనమోని రాములు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చింతపల్లి మండలంలో ప్రతి గ్రామంలో స్థానిక సంస్థల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పీటిసిగా బరిలో నిలిచి బిజెపి జెండా ఎగరవేసేవిదంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కార్యకర్తల కృషి ఫలితమే నేడు తెలంగాణలో 8 ఎంపి స్థానాలు కైవసం చేసుకున్నామని, రేపు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ అండగా ఉంటుందని వారు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి అత్యధిక ఓట్లు వచ్చిన బూత్ అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, కుర్మపల్లి మాజి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఓబిసి మోర్చా కార్యదర్శి, కోశాధికారి వెన్నం శేఖర్, రాజేష్ సాగర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, మండల ప్రధాన కార్యదర్శులు కట్ట సైదులు, బొడ్డు మహేష్, బిజెవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ గొడ్డటి మధు, వనం శేషు, మండల ఉపాధ్యక్షులు గొట్టే పర్వతాలు, గొడుగు శ్రీనివాస్ యాదవ్, కట్ట జంగయ్య, పల్లపు శ్రీనివాస్, జక్కుల రమేష్, శిరమోని రాజు, దుగ్యాల సంతోష్, కుందేళ్ల శ్రీశైలం, ఆదినారాయణ, సాయి, లింగం, శివ, తదిరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలి

## ...కలెక్టర్‌ను కలిసిన చండూరు కాంగ్రెస్ నాయకులు

**చండూరు,21జులై,ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని చండూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు కలిసి చండూరు రెవెన్యూ డివిజన్ పిడి అకౌంట్ సమస్యను పరిష్కరించి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వారం రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యమ్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుజ ఉద్దిన్, మర్రిగూడ మాజి జెడ్పీటిసి మేతరి యాదయ్య, మాజి ఎంపిటిసి పోలు వెంకట్‌రెడ్డి, గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు, పాల్గొన్నారు.



# నేటి నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శిక్ష సప్తాహ

## వారం రోజులపాటు కార్యక్రమాలు

## జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి

నల్లగొండ అర్బన్, జూలై 21, ప్రభాతవార్త

జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించే ఈకార్యక్రమాలను పకడ్బంధీగా నిర్వహించాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఈనెల 22వ తేదీ నుంచి 30వ తేదీవరకు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సోమవారం నాడు టిఎల్ఎండే సందర్భంగా ఉపాధ్యాయులు అందరు స్థానిక అవసరాలకు అనుగుణంగా అందుబాటులో కల సామాగ్రితో టిఎల్ఎం తయారు చేసుకొని వాటిని ప్రదర్శించడంతో పాటు తరగతి గదిలో తప్పకుండా ఉపయోగించాలన్నారు. రెండవ రోజు మంగళవారం నాడు ఎఫ్ఎల్ఎన్‌డే అని అందులో భాగంగా ఉపాధ్యాయులు అందరు తమ పాఠశాలలలో నిపుణ్ భారత్/ ఎఫ్ఎల్‌యన్ మిషన్ కార్యక్రమములను విజయవంతంగా అమలు జరిగే విధంగా చూడాలన్నారు. మూడవ రోజైన బుధవారం స్పోర్ట్స్‌డే అని ఆరోజు క్రీడా, యువజన వ్యవహారాల శాఖతో, యన్‌యస్‌యస్ మరియు సమాజంతో సమన్వయం చేసుకోవడం ద్వారా పాఠశాలలలో ఆటల పోటీలు నిర్వహించాలని డిఈఓ సూచించారు. అదేవిధంగా గురువారం రోజున కల్చరల్‌డేను పురస్కరించుకొని విద్యార్థులలో ఐకమత్యం మరియు భిన్నత్వం గురించి అవగాహన కల్పించే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఐదవ రోజైన శుక్రవారం స్కిల్స్ అండ్ డిజిటల్ ఇన్‌షేటివ్ డే సందర్భంగా విద్యార్థులలో ప్రస్తుత ఆధునిక కాలంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను, అదేవిధంగా వేగంగా మారుతున్న డిజిటలీకరణ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని డిఈఓ వెల్లడించారు. ఆరవ రోజైన శనివారం నాడు ఈకో క్లబ్స్ మిషన్‌లైఫ్, స్కూల్ న్యూట్రీషన్ డే సందర్భంగా విద్యార్థులలో ఈకో క్లబ్‌ల గురించిన అవగాహన, పర్యావరణంను కాపాడుకునే విధానాల గురించి అవగాహన మరియు ఆరోగ్యకరమయిన జీవన విధానం అదేవిధంగా ఆరోగ్యకరమయిన విటమిన్ లతో కూడిన సమతుల ఆహారం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. నూతనంగా ఎకో క్లబ్ లను ఏర్పాటు చేయలని, పాఠశాలలో మొక్కలను నాటే కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులు వారి తల్లుల మధ్య మరియు భూమాత మధ్య బంధాన్ని బలపరిచే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో చివరి రోజైన ఏడువ రోజు మంగళవారం నాడు కమ్యూనిటీ ఇన్‌వాల్వ్‌మెంట్‌డేను పురస్కరించుకొని పాఠశాల అభివృద్ధిలో సమాజము యొక్క భాగస్వామ్యంను పెంపొందించే విధంగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంచే వాతావరణాన్ని పాఠశాలలో కల్పించడానికి దోహదపడే కార్యక్రమాలను గ్రామములోని యువజన సంఘాలు, స్వయం సహాయక గ్రూప్‌లు, దాతలు, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, యన్‌జిఓ లు మరియు ఇతర గ్రామ పెద్దల సహకారంతో పాఠశాలలో నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి సూచించారు. అదేవిధంగా ఈకార్యక్రమాలకు ముందుగా ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా జిపిఎస్‌తో అనుసంధానము చేయబడిన ఫోటోలు మరియు వీడియోలను తీసే యాప్ లను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని ప్రతి రోజు జరిగే కార్యక్రమాల ఫోటోలు తప్పనిసరిగా మీకు పంపబడే గూగుల్ డ్రైవ్, జి మేయిల్ అడ్రస్ కు పంపవలెను. ప్రతి పాఠశాలనుండి తప్పనిసరిగా వివరాలు రావాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమాల వివరాలను డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా చేసుకొని తమ తమ వద్ద భద్రపరుచుకోవాలని, ఇట్టి కార్యక్రమ నిర్వహణను మండలాల విద్యాశాఖాధికారులు, ఎంఎన్ఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు పర్యవేక్షించాలని, దీనిపై ప్రతి ఒక్క ప్రధానోపాధ్యాయుడు కార్యక్రమాల నిర్వహణ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డిఈఓ సూచించారు.



# బిజెపి వ్యాఖ్యలు హాస్యాస్పదం, సిపిఐ జిల్లా కార్యదర్శి సత్యం

*మిర్యాలగూడ, జూలై 21 ప్రభాతవార్త*

రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అనడం హాస్యాస్పదమని సిపిఐ జిల్లాకార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. అదివారం దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన మిర్యాలగూడ మండల సమావేశంలో అయన మాట్లాడుతూ మాజీ సిఎం కెసిఆర్ చేసిన తప్పులను ప్రస్తుతం సిఎం రేవంత్‌రెడ్డిచేయవద్దన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, ప్రజలను మభ్యపెట్టి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌అధికారంపాలయ్యాడని, ప్రస్తుతం సిఎం రేవంత్‌రెడ్డి కూడా అలాంటి తప్పులు చేయడకుండా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.ఎమ్మెల్యేల కొనుగోలు సంస్కృతి మంచిది కాదని, మహిళా బిల్లుతో పాటు కులగణనకు కాంగ్రెస్ సహకరించాలని కోరారు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు చొరవ చూపాలన్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేసిపెంచిన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మహమ్మద్ సయీద్, నాయకురాలుబంటు రాజేశ్వరి, దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్‌కె షమీమ్, రేణుక, రహిమ, సుజాతతో పాటు రామలింగం, యాదగిరి, బిక్షం, వల్లంపట్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాను ప్రోత్సహించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూలై 21 ప్రభాతవార్త*

ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. అదివారం వ్యాస పూర్ణిమ పురస్కరించుకొని మిర్యాలగూడ యోగాక్లబ్అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై యోగా గురువు చీదళ్ల వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. యోగా శిక్షకులు యోగాసకులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి కోటయ్యయాదవ్, సురేష్, నాగేశ్వర్‌రావు, రాజేందర్, పంతులునాయక్,



కోలా సైదులు, రాపోలు పరమేష్, కంచర్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్, మక్లానాయక్, భాషానాయక్, అంజిరెడ్డి, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*త్రిపురారం,21జూలై,ప్రభాతవార్త:*



మండల కేంద్రంతోపాటు పెద్దదేవులపల్లి ,తదితర గ్రామాలలో ఆదివారం గురుపౌర్ణమి వేడులను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో సాయి భక్తులు కోలాటలు,భజనలు,నృత్యాలతో సాయినాథుని విగ్రహాన్ని ఊరేగించారు.పలు సాయి మందిరాలలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రుల తర్వాత గురువులదే ప్రత్యేక స్థానమని ఉద్బోదించారు.

# బాధిత కుటుంబానికి పలువురి పరామర్శ

*త్రిపురారం,21జూలై,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన ఆకారపు నారాయణమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె మృతదేహాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారివెంట ఆలంపల్లి జానయ్య,పావనగుండ్ల నారాయణ ,తదితరులు ఉన్నారు.అదేవిదంగా నిడమనూరు ఎంపిపి మాజి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అయన వెంట పామూరు వెంకటాచారి, చంద్రమౌళి,సతీష్, కొండల్ ,పండు,తదితరులు ఉన్నారు.అదేవిదంగా స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి నారాయణమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట చెపూరి మట్టయ్య,సతీష్,తదితరులు ఉన్నారు.

# ఫొటో వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గం

*నేరేడుచర్ల జూలై 21 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో ఆదివారం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎను్నకున్నారు. అధ్యక్షులుగా పంగ బుచ్చిబాబు, ప్రధాన కార్యదర్శిగా చందమల్ల చరణ్, కోశాధికారిగా మచ్చ సునీల్, ఉపాధ్యక్షులుగా రాపోలు సురేష్, సందీప్ వర్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సలహాదారు ఉద్దోజు శ్రీనివాసచారి, మండల గౌరవ అధ్యక్షులు చందమళ్ల శ్రీరాములు, మాజీ అధ్యక్షులు బాలస్వామి, సైదులు, మచ్చ రవి, విజమూరి వెంకటేశ్వర్లు, నరసింహచారి, సీనియర్ ఫొటోగ్రాఫర్లు వి.గణేష్, గౌస్, ఆర్‌కె. రాజేష్, సందీప్, మధు, శంకర్, కిశోర్, తరుణ్, తేజ తదితరులు పాల్గొన్నారు

# రామాపురంలో ఇంటింటికి మొక్కల పంపిణీ

*మేళ్లచెరువు జూలై 21 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఉన్న 1315 కుటుంబాలకు గులాబి, నారింజ, జామ, సపోట, ఉసిరి, గానుగ పలు రకాల మొక్కలను ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ స్పెషల్ ఆఫీసర్ పెద్ది శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శ్రద్దగా మొక్కలను నాటాలని, పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శి మూనావత్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, జ్యోతితోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# రైతు భీమాకు దరఖాస్తుల అహ్వానం

## -మండల వ్యవసాయాధికారిణి సరిత

*మిర్యాలగూడ, జూలై 21 ప్రభాతవార్త*



రైతు భీమా పథకం కోసం అర్హులైన రైతులు అగస్టు 4వ తేదీ లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని మిర్యాలగూడ వ్యవసాయాధికారిణ గుర్రం సరిత తెలిపారు. అదివారం స్థానికంగా అమె మాట్లాడుతూఈనెల 28 వరకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులందరూ దరఖాస్తు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకో వచ్చు నన్నారు. దరఖాస్తుదారు పట్టాదారు పాస్‌పుస్తకం, అధార్‌కార్డు, నామి ని అధార్ కార్డులు జిరాక్స్ కాపీలు తెచ్చి రైతు వేదిక కార్యాలయంలోదరఖాస్తు సమర్పించాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, తప్పులుంటే30వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు అజ్మీరా సైదులునాయక్, షఫీ, రమేష్‌నాయక్,స్వప్నరెడ్డి, హిమబిందులున్నారు.

# రైతుబీమాకు ధరఖాస్తుల ఆహ్వానం

*త్రిపురారం,21జూలై,ప్రభాతవార్త:*

వ్యవసాయ భూమి కలిగి పట్టాదార్ పాస్‌బుక్ ఉన్న అర్హులైన పట్టాదారుల నుండి రైతుబీమా పథకానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం జూన్ 28 వరకు పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన అర్హులైన రైతులందరూ అవసరమైన ధృవపత్రాలతో నిర్ణిత నమూనా ధరఖాస్తులను నింపి ఆగష్టు 5లోగా సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలన్నారు.అదేవిదంగా ఇంతకుముందు రైతు బీమా పథకంలో అర్హులైనవారు వారి నామిని చినిపోయిన నామిని పేరు మార్చుకునే అవకాశం ఈ నెల 30 వరకు ఉందని,అదేవిదంగా ఏ కారణం చేతనైనా గత ఏడాది బీమా పథకానికి ధరఖాస్తు చేయనివారు ప్రస్తుతం నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.

# ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్ధిక సహాయం



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన జెర్రిపోతుల మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారిద్దరి పిల్లలు అనాధలుగా మారడంతో ఇట్టి సమాచారాన్ని కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ద్వారా సమాచారం తెలిసిన వెంటనే స్పందించి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆదివారం వారి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ.. దినసరి కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన జెర్రిపోతుల మల్లేష్ మరణ వార్త, కుటుంబ పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానవతా దృక్పథంతో తన కొడుకు పేరు మీద రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా మృతి చెందిన మల్లేష్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం చేసిన జననేత కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భువనగిరి పట్టణ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రేణుక ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, బిక్షపతి, తోట మహేందర్, మాటూరు ఆంజనేయులు, బట్టు మహేందర్, బిక్షపతి, ప్రసన్న, క్రాంతి పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరిలో ఆదివారం ఎస్ఎఫ్ఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చింతల శివ మాట్లాడుతూ.. జూలై 23ఏన జరగబోయే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్రంలో గత 5 సంవత్సరాల నుండి విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల విషయంలో చిన్న చూపు చూడడం సిగ్గు చేటన్నారు. వేల మంది విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు నష్ట పోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సమ్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, జూలై 23న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని ముట్టడి జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్, సహాయ కార్యదర్శి ఎండీ.నేహాల్, ఉపాధ్యక్షులు ఈర్ల కార్తీక్, పట్టణ నాయకులు భవానీ శంకర్, సతీష్, శ్రీధర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బాహర్ పేటలో ఘనంగా బోనాల పండుగ



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి పట్టణంలో బోనాల జాతర సందర్భంగా ఆదివారం పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని శంకరయ్య హోటల్ సమీపంలో గల బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా బహర్‌పేటలోని పోచమ్మ తల్లి ఆలయం వద్దకు డప్పు, వాయిద్యాలు, గొల్ల కురుమల డోలు చప్పుళ్ళు, శివసత్తుల శిగాలతో పోచమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి దీవెనలతో భువనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్రె జహంగీర్, ఈరపాక నరసింహ, పడిగల రేణుక ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, కాల్య నాగరాజు, దాత్రక్ విజేందర్, బెండ శ్రీకాంత్, పోత్నక్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో హరే రామ హరే కృష్ణ సంకీర్తన



*గుండాల ప్రభాతవార్త:*

షిరిడీ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం ప్రారంభమై హరే రామ హరే కృష్ణ సంకీర్తనలు 24 గంటల పాటు కొనసాగాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి గుండాల, గంగాపురం, పాచిల్ల గ్రామాలకు సంబంధించిన భక్తులు ఆలయంలో హరే రామ, హరే కృష్ణ సంకీర్తన 24 గంటల కీర్తనలు చేసి స్వామివారి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జై కృష్ణయ్య, ఎన్.సిద్ధారెడ్డి, ఆవుల సురేందర్, సుధగాని రామచంద్రు, పొడిచేటి వెంకన్న, శ్యామ్ శెట్టి శ్రీనివాస్, బజ్జూరి నాగరాజు, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, అనిల్ శర్మ, సాయి శర్మ, బంగా రోజు ఉపేంద్ర చారి, నర్సి రెడ్డి, బుక్క బాల లింగం, ఎలికట్టి సోమయ్య, వీరలక్ష్మి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**ఖమ్మం కల్చరల్, జూలై 21 ప్రభాతవార్త:**

నగరంలోని సాయి మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. సాయి మందిరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.గాంధీచౌక్‌లోని వరప్రదాత షిర్డి సాయి మందిరంలో స్వామి వారికి పంచామృతములు,పండ్ల రసాలు,నదిజలాలతో అభిషేకం నిర్వహించారు. ధ్యానరత్న,ధ్యాన గానతుంబుర పిప్పెళ్ళ ప్రసాదరావు భీమవరం వారిచే ఆధ్యాత్మిక సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామి వారి లడ్డు ,నోట్ల దండాలను వేలంపాట వేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.వి.డి.వోస్ కాలనీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు ,పూజలు,హారతులు జరిపారు. శ్రీసాయి సత్యవ్రతాలు నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ జరిపారు.కవిరాజ్ నగర్‌లోని షిర్డి సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమి మహోత్సవాన్ని ఘనంగా జరిపారు.మందిరంలో బాబాకు అభిషేకాలు ,ప్రత్యేక హారతి ,సామూహిక శ్రీసాయి సత్య వ్రతాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు..సీతారామలక్ష్మణ అంజనేయ కోలాట బృందం చే కోలాట కార్యక్రమాన్ని .బాబా వారికి పల్లకి ఉత్సవాన్ని కన్నుల పండువగా జరిపారు.అదే విధంగా విజయనగర్ కాలనీ సాయిబాబా మందిరం లో భక్తి ప్రపత్తులతో గురుపూర్ణిమ వేడుకలను జరిపారు.పలకీ సేవ ,సాయి వత్రాలు భక్తి శ్రద్దలతో జరిపారు.ప్రత్యేక హారతి నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు . మామిళ్ళగూడెం షిర్డి సాయిబాబా మందిరం లో అన్నదానం చేశారు. షిర్డి సాయి నగర్ లోని ద్వారకామాయి షిర్డి సాయి సేవాశ్రమములో శ్రీ సాయినాధునికి పంచామృత అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయణం,సామూహిక సాయి సత్యవ్రతాలు, మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం చేశారు., సాయిప్రభాతనగర్, బైపాస్ సాయిమందిరం, గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలోని దక్షిణ మూర్తి స్వామి దేవాలయంలో ,ప్రభాత్ టాకీస్ రోడ్ రామాలయంలోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.

## సూర్యాపేట వార్త

# ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన జెర్రిపోతుల మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారిద్దరి పిల్లలు అనాథలుగా మారడంతో ఇట్టి సమాచారాన్ని కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ద్వారా సమాచారం తెలిసిన వెంటనే స్పందించి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆదివారం వారి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ.. దినసరి కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన జెర్రిపోతుల మల్లేష్ మరణ వార్త, కుటుంబ పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానవతా దృక్పథంతో తన కొడుకు పేరు మీద రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా మృతి చెందిన మల్లేష్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం చేసిన జననేత కోమటిరెడ్డి వెంకటరెడ్డికి భువనగిరి పట్టణ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, ఋషపాక బిక్షపతి, తోట మహేందర్, మాటూరు ఆంజనేయులు, బట్టు మహేందర్, బిక్షపతి, ప్రసన్న, బర్రె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్**

**కొత్తగూడెం, జూలై 21 - ప్రభాతవార్త:**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు వ్యాధులబారిన పడే ప్రమాదం ఉందని, వైద్య సిబ్బంది, వైద్యులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ సూచించారు. డీఐవో డాక్టర్ బాలాజీ నాయక్‌తో కలిసి డీఎంహెచ్‌వో ఆదివారం పర్ణశాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు పర్ణశాల గ్రామాన్నిసందర్శించారు. మండలంలో వరద సన్నద్ధతపై ఆరా తీశారు. ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పీహెచ్‌సీ, భద్రాచలం ఏరియాఆస్పత్రి ద్వారా ఈడీడీ గర్భిణీలకు సమీపంలోని షిప్‌కు సూచింపబడిందని, అన్ని అత్యవసర, అవసరమైన ఔషదాలను నిర్వహించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట ఎస్‌సీహెచ్ ఎంవో డాక్టర్ నాగరాజు, దుమ్ముగూడెం వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీదైన కోల్ రోడ్డుపాలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఖరీదైన కోల్ రోడ్డుపాలవుతుంది. కొత్తగా ఏర్పాటైన పీకేఓసీ-2 సైట్ ఆఫీస్ దగ్గర లక్కీ మినరల్‌క్రషర్ ద్వారా లారీలకు అధికలోడు వేసి టార్పలీన్లు కట్టకపోవడంతో కోల్ అంతా రోడ్డుపై పడుతుంది. ఈ మార్గం గుండా విధులకు వెళ్లివచ్చే కార్మికులకు ప్రాణసంకటంగా మారింది. పెద్దపెద్ద బొగ్గు పెళ్లలు లారీ నుంచి రోడ్డుపైన పడుతున్నాయి. ఇప్పటికైనా ఏరియా అధికారులు లారీలో ఉన్న బొగ్గు కింద పడకుండా చర్యలు తీసుకోవాలని ఏరియా కార్మికసంఘాల నాయకులు, కార్మికులు కోరుతున్నారు.

# రాజాపేటలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పంచామృత అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, పూలమాలలతో అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 కళాశాలతో పంచామృతాలను భక్తులు స్వయంగా అభిషేకం చేశారు. అనంతరం పల్లకి సేవ జరిగింది. శ్రీ షిరిడి సాయిబాబా పా దాల వద్ద ప్రత్యేకంగా పూలతో అలంకరించిన దీపాలను భక్తులు స్వ యంగా వెలిగించి భక్తిని చాట ుకున్నారు. శ్రీ రామ నావ ఎస్మరణతో ప్రధాన వీధుల గుండా ఆల య ప్రదక్షణ చేస్తూ పల్లకి సేవ సాగింది. మహిళలు, భక్తులు, పలువురు ప్రము ఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచ నాలు, కంకణా ధారణ, మం గళహారతి మం త్రపుష్పం కార్య క్రమాలు నిర్వహించారు. దాత మంచాల భద్రయ్య పూలమాలల అలంకరణ చేయగా, పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ నాగభూషణంల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ గుప్తా అన్నదానానికి ఉచితంగా బియ్యం అందజేశారు. ఠాగూర్ సన్వరణ్ పాల్ సింగ్ శ్రీ స్వామివారికి వస్త్రాలను బహుకరించారు. చిన్నారులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ చదువుకునే వస్తువులను అందజేశారు. మొదటగా చిన్నారులకు ఆలయ అర్చక స్వామిచే ఆశీర్వచనం నిర్వహించారు. రాత్రి ఆర్యవైశ్య మహిళలు శ్రీ షిరిడి సాయిబాబా నామ సంకీర్తన కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ స్వామివారి నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. ఆధ్యాత్మిక సాధనకు సోపానం గురుపౌర్ణిమ పర్వదినం అని ఆషాడ పౌర్ణిమ రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వ్యాసమహర్షి అవతరించిన రోజని ఆలయ అరర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు. పాల్గొన్న భక్తులందరికీ ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమానికి బెజుగం రాజేశ్వర్, రాధిక, నంగునూరు రాజేశ్వర్, నంగునూరు



సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల రమేష్, స్వప్న, గంగిశెట్టి శివశంకర్ రాజు, గౌటే కృష్ణ, సందిల బాలరాజు, బెజుగం చంద్రశేకర్, నమిలె కేదారి, నర్సమ్మ, తిప్పారం కనకయ్య, సట్టు తిరుమలేష్ రజనీ, రేగు సిద్దులు దంపతులు, చందా రమేష్, పాముకుంట(హైస్కూల్ హెడ్ మాస్టర్) సునీత, మీస వెంకటేష్(సూర్య విలేకరి) పద్మ, డాక్టర్ చిన్నం చంద్ర శేఖర్ శ్రీదేవి, ఎర్ర సృజన్ శిరీష, మాశెట్టి శ్రీనివాసులు శోభారాణి, పబోజు రాధమ్మ, గౌటె లక్ష్మణ్ పద్మ, ఎక్కల దేవి ఉమేష్ పద్మజ, రచ్చ కేశవులు, ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి తదితరులు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో నమిల మహేందర్ గౌడ్, మార్త జగదీశ్వర్, నాల్ల శేఖర్, బుడమ సత్యనారాయణ, డాక్టర్ బోగా జ్ఞానేందర్, భక్తులు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రఘునాధపురంలో చిన్న జీయర్ స్వామి గురుపూజ మహోత్సవం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి గురుపూజ మహోత్స వాన్ని అత్యంత వైభవంగా శ్రీ స్వామివారి శిష్య బృందం వికాస తరంగిణ సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు మోటుపల్లి పవనాచార్యులు విశ్వక్సే న ఆరాధన ఈ స్వామివారి అష్టోత్తర శతనామావళి సహస్రనామాలతో భక్తులు సమర్పించిన వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పాశికంటి ఉపేందర్, శ్రీ స్వామివారి శిష్య బృందం వికాస తరంగిణి సభ్యులు శ్రీ వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం మహిళా మాతృమూర్తులు భక్తుల ఆధ్వర్యంలో గురుపూజ భజన హరే రామ హరే కృష్ణ నామ సంకీర్తన కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా నైవేద్య నివేదనలు శ్రీ స్వామివారికి సమర్పణ చేసి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. శ్రీ స్వామివారి శిష్య బృందంచే ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ స్వామివారి శిష్య బృందం వికాస తరంగిణి సభ్యులు భోగ లక్ష్మీనారాయణ,



బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, బల్ల నరహరి, వల్లకాటి బాబురావు, బల్ల నాగభూషణం, కటకం శ్రీనివాస్, మహేశ్వరం కృష్ణమూర్తి, కటకం సంతోష్, చెన్న బాల సిద్ధులు, బొద్దు పాండరి, కటకం వెంకటేశం, బల్ల వివేక్, పొట్టబత్తిని మల్లికార్జున్, లోక శ్రీనివాస్, బల్ల గణేష్, మాచన కృష్ణ, పొట్టబత్తిని వెంకటేశం, రేగొండ వెంకటేష్, బల్ల రాజు, భోగా పురుషోత్తం, బల్ల కాళిదాస్, సామల పరమేష్, చక్రాల కృష్ణమూర్తి, సామల రమేష్, చేన్న ఆంజనేయులు, వెంగల్దాస్ నాగేష్, బల్ల యాదేశ్, వెంగల్దాస్ నర్సింలు, చిప్ప సుదర్శన్, లోక సాయిచరణ్, సామల గౌతమ్, కుమార్, బల్ల ధనుష్, కృష్ణ, వెంగల్దాస్ భరత్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# బీజేపీ మైనారిటీ జిల్లా అధ్యక్షులుగా గురజాల విన్సెంట్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:




యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా గురజాల విన్సెంట్ని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదివారం జిల్లా బీజేపీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా యొక్క నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలంద రికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్, మైనార్టీ నాయకులు పోలిశెట్టి మార్కు, కాటా సలోమాన్, మాదాను జోసెఫ్, పోలిశెట్టి అమృతయ్య, బంధనాదం స్లీవ రాజు, కాటా అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయంలో గురు పూర్ణిమ సందర్భంగా దేవాలయంలో గల దత్తాత్రేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి భక్తి కీర్తనలతో ఆలయ ప్రాంతమంతా మారుమోగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం అభిషేకాలు నిర్వహించి స్వామివారికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తొలిచుక్క శ్యాం కుమార్ మాధవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

## -సిపిఐ డిమాండ్

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ రైతు భరోసా ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఆదివారం పల్లె వెంకన్న అధ్యక్షతన సీపీఐ మండల కౌన్సిల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలుతో పాటు పెండింగ్లో ఉన్న పింఛన్లు, నూతన పెన్షన్లను, కొత్త రేషన్ కార్డులు, గ్యాస్ సబ్సిడీ, అర్హులైన వారికి కరెంటు మీటరులన, జీరో బిల్లులు రానివారికి, గృహ నిర్మాణానికి రూ.10లక్షలు, ప్రతి మహిళలకు రూ.2500 పెన్షన్, సౌకర్యము తక్షనమే కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలోని పలు సమస్యలను పరిష్కరం చేయాలని, లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఉధృతంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, పసుల నరసింహ, ఆలేటి బాలరాజు, మంచాల రాధమ్మ, పీ.వెంకట్ రెడ్డి, పైళ్లరాంరెడిన్న, పీ.కర్ణాకర్, బీ.బిక్షం. ఎన్.రాములు, సూర్యానారాయణ, బీ.మధు, జే.పాండు, బీ.అశోక్, జీ.రాజయ్య, చిన్నం శ్రీశైలం, జీ.వెంకన్న, జే.గణేష్, వై.మంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి

## సాయి నామంతో మార్మోగిన ఆలయాలు

నేరేడుచర్ల జూలై 21 ప్రభాతవార్త





ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి నామస్మరణతో నేరేడుచర్లలోని శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయం ఆవరణలో ఉన్న సాయిమందిరంలో ఆదివారం అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా గురు పౌర్ణమిని జరుపుకునా న్నరు. ఆలయ పూజారులు ఉగ్రదండి శివ ప్రసాద్‌శర్మ, రవికుమార్‌శర్మల ఆధ్వర్యంలో ఉదయం కాకడ హారతి, పంచామృతాలతో అభిషేకము, అర్ చన, మధ్యాహ్నం హారతి, గురుపూజ కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయసిద్ధంగా నిర్వహించారు. నేరేడుచర్ల పట్టణం, మండలం, పరిసర ప్రాంత గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని సాయి నామస్మరణతో మారో మ్రగింది. భక్తులతో ఆలయ పరిసరప్రాంతం కిక్కిరిసి పోయింది. అనంతరం స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త, వాసవి క్లబ్ మాజీ రీజనల్ చైర్మన్, సోమప్ప ఆలయకమిటి మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు అన్నదానం చేశారు. ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. గురు పౌర్ణమి వేడుకల్లో శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, మై హోం సిమెంట్ వైస్ ప్రెసిడెంట్ గుండా లక్ష్మీనారాయణ, సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, పులిజాల వెంకటరమణారావు, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ కె.సూరిబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, స్థానిక ప్రముఖ వ్యాపారవేత్తలు గుండా సత్యనారాయణ, కందిబండ శ్రీనివాసరావు, మాశెట్టి సైదయ్య, అనంతుల సత్యనారాయణ, నీల శ్రీనివాస్, పాల్వాయి గోపాలకృష్ణ, గజ్జల కోటేశ్వరరావు, గజవెల్లి వెంకటేశ్వర్లు, ఉప్పల పుల్లయ్య, తడకమళ్ల పరమేశం, కురువెల్ల శ్రీనివాసరావు, సైదిరెడ్డి, ఒరుగంటి శ్రీనివాసరావు, ఈగా శ్రీనివాసరావు, గోళ్ల సుధాకర్, గుంటూరు శ్రీను, మాశెట్టి మోహన్, యరసింగ్ నారాయణ, కందిబండ సైదయ్య తదితరులు పాల్గొన్నారు.




## శ్రీసాయినాధుని సన్నిధిన ఘనంగా గురుపూజోత్సవం

మేళ్లచెరువు జూలై 21 ప్రభాతవార్త



స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపూర్ణిమ సందర్భంగా ఉపాధ్యాయ గురువులను సన్మానించి గురు పూజోత్ స్వవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీసాయినాధునికి లక్ష మల్లెల అర్చన, అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు, కన్నుల పండువగా జరిగాయి. శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో, శ్రీఅన్నపూర్ణ విశ్వే శ్వరస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురు పూజోత్సవ గురు పూర్ణిమ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కర్నాటి లక్ష్మీనర్సింహారెడ్డి, సముద్రాల రమణకుమార్, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నరగిరినాదుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతు రుణ పథకాన్ని అమలు చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 21 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతు రుణ పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం హుజూర్‌నగర్ మండల, పట్టణ సమితిల కౌన్సిల్ సమావేశం జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతు సం ఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో రైతాంగం అప్పుల ఊబిలోకి పోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. 3వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 14 రకాల పంటలకు నామమాత్రంగా పంట ధరలు ఎంఎస్పీ పెంచడం వల్ల ఎలాంటి ఉపయోగంలేదన్నారు. రైతు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాలలో చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. లకింపూర్ అమర రైతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు. ఢిల్లీలో జరిగిన రైతుల ఆందోళన కార్యక్రమాల సందర్భంగా కేంద్ర వ్యవసాయ కమీషనర్ ప్రధాని నరేంద్ర మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.2 లక్షల రైతు రుణమాఫీలో అర్హులైన రైతులకు సమాచారం తెలిపి వారికి కూడా వారికి కూడా రుణమాఫీ పథకాన్ని ఇవ్వాలన్నారు. వ్యవసాయ అధి కారులు కల్తీ విత్తనాలు, ఎరువులపై చర్యలు తీసుకొని మంచి విత్తనాలు రైతులకు అందించాలన్నారు. కౌలు రైతుల రా ష్ట్ర కార్యదర్శి కోపో ్లజు సూర్యనారాయణ మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు ఎల్లా వుల రమేష్, కందుల వెంకటేశ్వర్లు, పొనుగుపాటి వాసుదేవరావు, మామిడి నర్సయ్య, జక్కుల శ్రీనివాస్, జడ వెంకన్న, బంటు శ్రీను, లింగయ్య, సుందరయ్య, శాంసన్, బత్తిని మల్లయ్య, కుడితెట్టి స్వామి, రామిశెట్టి అంజయ్య, మీసాల వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల పద్మావతి, గర్నె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 5 లోగా రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి జావిద్

నేరేడుచర్ల జూలై 21 ప్రభాతవార్త

నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కోసం ఆగష్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జావిద్ ఆదివారం విలేకరులకు తెలిపారు. 28.6.24 వరకు కొత్తగా పట్టా పాస్‌పుస్తకం వచ్చిన రైతులు, 18 నుండి 59 సంవత్సరాలలోపు ఉన్న రైతులు ఈ పథకానికి దరఖాస్తు చే సుకోవాలన్నారు. ఆధార్ కార్డు ప్రకారం 14.8.1965 నుండి 14.8.2006 మధ్యన పుట్టిన రైతులకు మాత్రమే ఈ అవకాశం అన్నారు. దరఖాస్తు చేసుకునే రైతు లు పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌తోపాటు దరఖాస్తు ఫారం నింపే సమయంలో ఫోన్ నెంబర్లు, పట్టాదారునికి, నామినికి మధ్య గల సంబంధాన్ని క్లుప్తంగా రాసి మండల వ్యవసాయ కార్యాలయంలో ఆగష్టు 5లోపు అందజేసినట్లయితే ఆన్‌లైన్ చేయనున్నట్లు తెలిపారు. గతంలో రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని, ఏదైనా సవరణలు, తప్పులు ఉంటేనే ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమం చేస్తాం

## బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లాశ్రీలతరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 21 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేకపోతే ప్రజలను చైతన్యపరిచి వాటిని అమలు చేసేదాకా ఉద్యమిస్తామని బిజెపి రాష్ట్రనాయకురాలు చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో 8 ఎంపి సీట్లు గెలిపించిన ఓటర్లకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞ తలు తెలిపారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండ్ విడుదల చేయాలని కోరారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. ఈ సమావేశంలో హుజూర్‌నగర్ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, గుండా గోపి, కంటు నాగరాజు, మేళ్లచెరువు లక్ష్మణ్, నాగేంద్రచారి, బత్తుల ఉపేందర్, సాధన, నాగరాజు, పులి నర్సింహారావు, సిసింద్రి, పురాణం గోపి, నాగేశ్వరరావు, విజయ్, బలవంతసింగ్, సాయి, సతీష్, కోటయ్యచారి, మట్టయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అధ్యక్షులు తిరుమలేష్‌ను సత్కరించిన ఆలేరు అధ్యక్షులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు రాసమల్ల మహేందర్ శాల్వాతో సత్కరించి అభినందించారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**కొండమల్లేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చినటు వంటి రూ.2లక్షల రైతు రుణమాఫీ మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ రాష్ట్రంలో ప్రారంభమైన సందర్భంగా ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి చౌరస్తా వరకు రైతులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలన్నింటిని కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు రూ.10లక్షల ఆరోగ్య శ్రీ పథకంను నిర్వహిస్తుందని అన్నారు. త్వరలో ఎస్ఎల్‌బీసీ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. దేవరకొండలో 200 పడకల ఆసుపత్రి పెంపునకు కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గానికి 4 సబ్‌స్టేషన్లు మంజూరు చేయించామని అన్నారు. నియోజకవర్గంలో 30 ఎకరాలలో విద్యా సముదాయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవల పెంపునకు కృషి చేస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చారు. రుణమాఫీ కాని రైతులు ఎవరు అధైర్య పడకుండా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సమస్యను వివరించి రుణమాఫీ చేయించుకోవాలని రైతులకు సూచించారు. సమస్యలపై ఎంపీడీవో, ఎంఆర్‌వోలకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని అన్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు వేణుధర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ సిరాజ్‌ఖాన్, మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాదవ్ రెడ్డి, కైసర్ ఖాన్, జగదీష్, పెద్దిశెట్టి సుధాకర్, మంగ్యానాయక్, సురేష్ కారత్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సీపీఐ మహాసభ విజయవంతం చేయాలి



**కొండమల్లేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** నేడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీపీఐ నిర్మాణ మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో సీపీఐ పార్టీ కార్యకర్తలను కోరారు. మండలంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరా టాలకు ఈ మహాసభలో రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు. సీపీఐ శ్రేణులు సకాలంలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని అన్నారు.

## రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి సైదానాయక్



**మాడ్గులపల్లి (ప్రభాతవార్త):** నూతనంగా వ్యవసాయ పట్టాదారుపాసు పుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు 4లోగా రైతు వేదిక కార్యాలయంలో రైతు భీమా పతకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదా నాయక్ కోరారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట ్లాడుతూ.. జూన్ 202 4లోపు పట్టాదారు పాసు పుస్తకాలు పొంది 18 నుండి 59 వయస్సు ఉన్న రైతులు రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో రైతు భీమా పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైతులు తిరిగి దరఖాస్తు చేయవలసిన అవసరం లేదన్నారు. రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకునే రైతుల తమ ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాల జీరాక్స్‌లతో పాటు సెల్ ఫోన్ నెంబర్‌ను తమ క్లస్టర్ పరిధిలోని రైతువేదికలో సమర్పించాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకొన్న రైతులు తప్పులుంటే ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ



**మాడ్గులపల్లి (ప్రభాతవార్త):** దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి అన్నారు. రుణమాఫీ సంబరాల్లో భాగంగా మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట రైతులు కానంగెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ బాణాసంచా కాల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం డీజేను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డాన్సులతో రైతు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రవాసభారతీయుడు గడ్డం పురుషోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గమిని నిరంజన్, మాజీ సర్పంచులు మంగా యాదగిరి, గమిని లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ గున్ రెడ్డి మణెమ్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుండ్రెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా చివరి తేదీ ఆగస్టు 5

**మద్దిరాల, జూలై 21 (ప్రభాతవార్త):** రైతుబీమా చివరి తేదీ ఆగస్టు 5 వరకు ఉన్నది. త్వరగా బీమా చేసుకోవాలని ఏవో వికాస్ పాటిల్ అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొత్త పట్టాదారు రైతులకు జూన్ 23 వరకు పట్టా బుక్ వచ్చిన వారికి ఇంత వరకు కూడా రైతు బీమా చేసుకొని రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలని అన్నారు. గతంలో బీమా చేసుకొన్న రైతులు బీమాలో మార్పులు చేర్పులు ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పుల కొరకు మాత్రం జూలై 30 వరకు మార్పులు చేసుకోగలరని తెలిపారు. రైతు బీమాకు కావాల్సిన పత్రాలు ఆధార్, రైతు పట్టదారు పాస్‌బుక్, నామినీ ఆధార్ కార్డు తీసుకొని రైతు వేదికల్లో ఏఈవోలకు ఇవ్వాలని తెలిపారు. 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే తెంతు బీమాకు అర్హులు అన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి జూలై 21 (ప్రభాతవార్త):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమా ల్లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**మోత్కూర్ (ప్రభాతవార్త):** తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్లబావి కాలనీలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల పక్కిరు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి, బట్టు బుచ్చమ్మ ఇటీవల మరణించడంతో వారి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష నర్సింహారెడ్డి, బీఆర్ఎసన మండల పార్టీ అధ్యక్షుడు పుల్లాబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, బీఆర్ఎస్ నాయకులు గజ్జి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి

**రాజాపేట (ప్రభాతవార్త):** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గంగు సుమతి రైతు తన వ్యవసాయ బావి వద్ద పాడి గేదె విద్యుత్ షాక్‌కు గురై శనివారం మృతి చెందింది. సుమారు రూ.1,20,000 విలువైన పాడి గేదె పది లీటర్ల పాలు ఇస్తుందని మహిళా రైతు చెప్పారు. విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడిగేత మృతి చెందడంతో రైతు కుటుంబం పోషణ భారంగా కానుందని ఆదుకోవాలని పలువురు తెలిపారు.



## ఆషాఢమాస గోరింటాకు సంబరాలు



**మఠంపల్లి జూలై 21 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో మహిళలు ఘనంగా గోరింటాకు సంబరాలను అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు గోరింటాకు పెట్టి సంబరాలను నిర్వహించారు. అనంతరం గురు పౌర్ణమి సందర్భంగా దేవాలయ అర్చకులు, ఉపాధ్యాయులు సోమయాజుల సూర్యనారాయణ మూర్తి దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**-అవసరమైతే తప్ప ప్రజలు ఇంట్లో నుండి బయటకు రావద్దు**
**-గణపసముద్రం, మోరంచవాగులను పరిశీలించిన కలెక్టర్**
**-అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు**

*గణపురం, జూలై 21, ప్రభాతవార్త*




అధికారులు వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం భారీ వర్షంలో జిల్లా కలెక్టర్ గణపురం మండలాలలో చెరువులను, మోరంచవాగు ప్రవాహాన్ని పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. మండలంలోని ఘనప సముద్రం నీటి మట్టం, మత్తడి, చెరువు కట్టను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మోరంచవాగు ఉదృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావొద్దని సూచించారు. పశువులను మేతకు బయట వదలకూడదని సూచించారు. పశువులను మేతకు బయట వదలకూడదని తెలిపారు. వరద ఉదృతి ఉన్నందున జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. గత సంవత్సరం జులై నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉదృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటిమట్టం రోజు రోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డి.ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్, మురళీధర్ రావు, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుపై ఆశలు

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



జిల్లా వ్యాప్తంగా సాగు చేసే భూమి 1536907 ఎకరాలు ఇప్పటి వరకు 604745 ఎకరాలు మాత్రమే సాగు అయింది. ఇందులో పత్తి 462452 ఎకరాలు సాగు కాగా, మొక్కజొన్న 37516 ఎకరాలు, వరి నాట్లు 20378 ఎకరాల్లో సాగు చేశారు. ఇప్పటి వరకు పునాస పంటలకు కాలం అనువుగా



అయింది. డివిజన్‌లోని రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేయగా కొంత మంది వరినార్లు వేసి నాట్లకు సిద్ధం చేయగా మరికొంత మంది వర్షాలు ఆలస్యం కావడంతో ఇప్పుడిప్పుడే వరినార్లు పోస్తున్నారు. నర్సంపేట డివిజన్‌లో సుమారు 2లక్షల50వేల ఎకరాల్లో పలు రకాల పంటలు సాగు అవుతుంటాయి. ప్రధానంగా పాఖాల, రంగాయచెరువు, మాదన్నపేట చెరువులతో పాటు ఇతర చెరువులు కుంటల క్రింద వరిసాగు చేస్తుంటారు. కాగా ఈ ప్రాంతంలో చెరువులు కుంటలు మూడు తడువలు నిండితే కాని వరి పంట చేతికి రాని పరిస్థితి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రైతులు పలు రకాల పంటల సాగుపై మొగ్గుచూపుతున్నారు. ఇప్పటి వరకు నర్సంపేట మండలంలో మొత్తం సాగు భూమి 24514 ఎకరాలు ఉండగా పత్తి 6500 ఎకరాలు, మొక్కజొన్న 550ఎకరాలు పెసర 150 ఎకరాలు, వేరుశనగ 800 ఎకరాలు, జీలుగ 1000 ఎకరాలు, ఆయిల్ పామ్ 320 ఎకరాలు సాగు చేయగా సుమారు 4వేల ఎకరాలకు సరిపడా వరి నారుమల్లు వేశారు. మిగతాది మిర్చిపంట సాగు కోసం వదిలారు. ఒక పాఖాల చెరువు క్రిందనే అధికారికంగా సుమారు 20వేల ఎకరాల వరిసాగు అవుతుంది. పాఖాల సరస్సు పూర్తి స్థాయి నీటిమట్టం 32 ఫీట్లు కాగా ఇప్పటి వరకు 21 ఫీట్ల వరకు నీరు చేరుకుంది. దీంతో పాఖాల ఆయకట్టు క్రింద వరి పంట గ్యారంటీగా పండుతుందనే ఆశలు రైతుల్లో రేకెత్తిస్తున్నాయి. అదేవిధంగా నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువు 17 ఫీట్లకు గాను సుమారు 8 ఫీట్లకు పైగా నీరు వచ్చింది. రైతులు యుద్ధ ప్రాతిపాదికన వరి నార్లు వేసేందుకు యంత్రాలతో చదును చేస్తున్నారు. వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో రైతులు సంతోషంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపాత నమోదు వరంగల్ జిల్లాలో మండలాల వారిగా ఈ విధంగా ఉంది గీసుగొండ 45.4 దుగ్గొండి 84.85 మి.లీ, నల్లబెల్లి 38.2, నర్సంపేట 28.8, ఖానాపురం 34, చెన్నారావుపేట 22.4, సంగెం 27.4, వర్ధన్నపేట 30.2, రాయపర్తి 16.6, పర్వతగిరి 22.8, నెక్కొండ 16.6, ఖిలా వరంగల్ 54.6, వరంగల్ 55.6గా నమోదైంది మరికొద్ది రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలుపడంతో జిల్లాతో పాటు నర్సంపేట డివిజన్లఓ కూడా చెరువులన్ని నిండుకుంటాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# అడవితల్లి ఒడిలో ప్రకృతి అందాలు

**-అలుగు పోస్తున్న బయ్యారం పెద్దచెరువు**
**-పర్యాటకుల సందడి**

*బయ్యారం,జూలై21,ప్రభాతవార్త*

చుట్టూరా గుట్టలు.. మధ్య మన్యం వాగుల నీటిని ఒడిసిపట్టేలా కాకతీయ రాజులు నిర్మించిన బయ్యారం పెద్దచెరువు, పందిపంపుల వాగు ఈ చెరువుకు ప్రధానమైన నీటి వనరు. చెరువుకు ఉత్తర దక్షిణాల్లో ఉన్న కొండల నుండి కూడా వర్షపు నీరు వచ్చి చెరువులో కలుస్తుంది. ఈ చెరువు వద్ద లభించిన 13వ శతాబ్దంనాటి సంస్కృత శిలాశాసనం కాకతీయుల వంశ చరిత్రను వివరిస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులతో అలుగు వద్ద సందడి నెలకొంది.

**-ఎత్తిపోస్తున్న పాండవుల జలపాతాలు:**

బయ్యారం పెద్దగుట్ట నుండి గత మూడురోజులుగా ఎడతెరిపి లేని వర్షాలకు గుట్టపై నుండి 200మీటర్ల నుండి వరదనీటితో పాండవుల జలపాతం ఆదివారం ఎత్తిపోస్తుండడంతో జిల్లా నలుమూలల నుండి పర్యాటకులు జలపాతం వద్ద సందడి చేసేందుకు పెద్దఎత్తున తరలివస్తున్నారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**-నీట మునిగిన పంటలు...**
**-ఆందోళనలో రైతులు**
**-ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు వేడుకలు**

*కాటారం, జూలై 21, ప్రభాతవార్త*



ఆరుగాలం కష్టపడి, అప్పుసొప్పు చేసి వరి నాట్లు ,పత్తి, మిర్చి పంటలు సాగుచేస్తే గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వేసిన పంటలు నీటమునిగాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులాగుడెం శివారులో గత పోటు శివశంకర్, పోటు సమ్మిరెడ్డి, ఎల్లవేని చెన్నయ్య, నాగుల రమ అదేవిధంగా కౌలుదారులైన కోడి రాములు, బుర్రి వెంకరాజు, సూరం రవి, ఒడ సంపత్ తదితరులు పంటలు నీటమునిగి పోయాయి. మండల వ్యాప్తంగా పత్తి పంట సుమారుగా 800 ఎకరాల మేర నీటమునినట్లు, వరి నారుమళ్ల దశలో ఉన్నందున సుమారు 300నుండి 400 ఎకరాల వరకు నీటమునిగినట్లు కాటారం మండల వ్యవసాయధికారి గిరి రామకృష్ణ అంచనాప్రాయంగా తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జూలై 21, ప్రభాతవార్త*



విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. డివిజన్‌లోని అన్ని మండలాల్లో వర్షాలు కురుస్తు న్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని బావుల వద్దకు వెళ్లే రైతులు చెట్ల క్రింద ఉండకూడదని కరెంటు స్థంబాలను తాకరా దదన్నారు. అదేవిధంగా రైతులతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రజలు వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఇండ్లలో ఉండటం మంచిదన్నారు.

# సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,జూలై21,ప్రభాతవార్త*



గురుపౌర్ణమి వేడుకను పురస్కరించుకొని ఆదివారం స్థానిక శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యేను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మందిర కమిటీ సభ్యులతో కలసి ప్రవచనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబా ఆశీస్సులు జిల్లా ప్రజలకు ఉండాలని అదేవిధంగా పాడిపంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ నాయకులు

*బచ్చన్నపేట, జూలై 21 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట తీన్మార్ మల్లన్నను బచ్చ న్నపేట కాంగ్రెస్ నాయకులు కలిసారు. ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను చేరానయల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీ ందర్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# శిశు గృహసేవలు ప్రశంసనీయం



## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:** శిశు గృహ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. సఖి, స్వధార్ గృహాలు ఎలాంటి ఆధారం లేని వారికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని బాలసదన్, శిశు గృహ, సఖి, స్వధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ బాలసదనం సందర్శించి అక్కడ ఉన్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కనగల్లు మండలం కురంపల్లికి చెందిన నాలుగో తరగతి చదివే పూజితను తల్లిదండ్రులు బలవంతంగా చదువు మాన్పించగా చదువుకోసం శిశుగృహకు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలుపగా, తక్షణమే కలెక్టర్ స్పందించి మంచి పాఠశాలలో చేర్పిస్తామని మంచి విద్యను చెప్పిస్తామని భోజనం బట్టలు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. పక్కనే ఉన్న శిశుగృహను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహాలు ఉన్నారని, ప్రతి రోజు డాక్టర్ పరీక్షిస్తున్నారా వారికి పాలు ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జులై నెలలో ఎంతమంది పిల్లలు వచ్చారని ఎంతమందిని ఇప్పటివరకు దత్తత ఇచ్చారని పూర్తి వివరాలను ఆయన అడిగారు. తల్లిదండ్రులు వదిలేసిన పిల్లలు, పెళ్లికాకముందే పుట్టిన చిన్నారులను బయట వదిలివేయకుండా శిశుగృహకు తీసుకువచ్చి అప్పగించే విధంగా శిశుగృహపై విస్తృతంగా అవగాహన కల్పించాలని శిశుగృహపై నమ్మకం కలుగుతుందని చెప్పారు. పిల్లల విషయంలో ఎలాంటి తప్పుజరగకుండా చూసుకోవాలని అన్నారు.బాలసదన్, శిశు గృహ నిర్వహణపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రకాశంబజార్‌లో ఉన్న సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జులై నెలలో నమోదైన కేసుల వివరాలను అడగగా 28 కేసులు ఇప్పటివరకు నమోదయ్యాయని నిర్వాహకులు తెలిపారు. భార్యభర్తలు తగాదాలు, పోక్సో కేసుల వంటివి ఇక్కడకి వస్తున్నాయని తెలుసుకొని సఖికేంద్రం పనితీరుపై ఆయన స్వయంగా 181కాల్ సెంటర్‌కు సాధారణ వ్యక్తిలా ఫోన్ చేసి మాట్లాడారు. తనకు సమస్య ఉందని తన సమస్యను నమోదు చేయించేందుకు నల్గొండ జిల్లా సఖి కేంద్రం నంబర్‌కు కాల్ కలపాలనిసఖి కేంద్రం హెల్ప్‌లైన్ నెంబర్ నిర్వాహకులతో కోరగా వారు జిల్లా కలెక్టర్‌కు నల్గొండ జిల్లా సఖి కేంద్రం ఫోన్ నెంబర్ 8682234088కు ఫోన్ చేసి కనెక్ట్ చేశారు. ఈ విషయంపై ఆయన స్వయంగా మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న సఖి కేంద్రం ఉందనే భరోసాను కలిగించాలని తెలిపారు. ఇద్దరు హోంగార్డులు కావాలని సఖి కేంద్రం నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా తక్షణమే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వధార్ గృహ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడున్న మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ఎక్కడినుండి వచ్చారని..? ఏం చేస్తున్నారని...? అడిగారు. ఆయా వృత్తులలో శిక్షణ ఇచ్చిన తర్వాత ఏదైనా పని చూపిస్తే చేసుకోవాలని సూచించారు. ఈ కేంద్రంలో డిగ్రీ, ఇంటర్, ఏఎన్ఎం తదితర కోర్సులు చేస్తూ మధ్యలో వదిలేసిన వారు ఉండగా వారి చదువులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని వార చదువుకునేందుకు ఫీజులు చెల్లించాలని ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసిన 3మహిళలకు ఏఎన్ఎంలుగా ఎక్కడైనా అవకాశం కల్పిస్తామని, అదే విధంగా పనిచేసుకునే వారికి పని కల్పిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని, అప్పుడే సమాజంలో గుర్తింపు గౌరవం వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కొందరు టైలరింగ్ బ్యూటీషియన్ చేస్తున్నామని తెలుపగా పాఠశాల విద్యార్థుల యూనిఫార్మ్‌ను కుట్టే బాధ్యతను అప్పగిస్తామని అలాంటి పనులు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.





# కట్టంగూర్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**కట్టంగూర్,జూలై 21,ప్రభాతవార్త** మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీసాయిమణికంఠ ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి వేడుకలను ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం మహాగణపతిహోమం, పూర్ణాహుతితో ప్రారంభమై ఉప ఆలయమూర్తులకు విశేషపూజ, మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం(పాలాభిషేకం), సాయిబాబా స్వామివారికి నవాభిషేకాలు, సాయిబాబా స్వామివారికి విశేషపూజ, ప్రధానమూర్తులకు నైవేద్య నివేదన(హారతి) కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు నల్లగొండ పట్టణానికి చెందిన దర్శనాల వెంకటేష్‌సునీత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం సంధ్యాహారతి, శేజ్ హారతి కార్యక్రమాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ఆసాంతం వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై స్వామివారిని తరించారు. ఈకార్యక్రమాన్ని ఆలయ పూజారి కొట్టూరు సత్యనారాయణశర్మ చేతులమీదుగా నిర్వహించగా, ఆలయ గురుస్వామి వంగూరి లక్ష్మయ్య(పూలస్వామి), ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహ, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ సర్పంచి జెల్లా అంజమ్మముత్తిలింగయ్య, మాజీ ఎంపిటిసి అయితగోని యూనిస్ నర్సింహగౌడ్, మాజీ వార్డుసభ్యులు ఐతగోని వెంకటేశ్వర్లు, ఐతగోని సునీత, ఆలయ ధర్మకర్తలు కడవేరు మల్లికార్జున్, బజ్జూరి యాదయ్య, రాపోలు వెంకటేశ్వర్లు, పబ్బతి లక్ష్మయ్య, ఇల్లెందుల కృష్ణమూర్తి, కొల్లు వీరేశం, గద్దపాటి దానయ్య, ఐతగోని లక్ష్మీనారాయణగౌడ్, గుజ్జేటి రాజశేఖర్,అలుగుబెల్లి వంశీరెడ్డి, మేడి విజయ్, కడవేరు కృష్ణవేణి, రాపోలు లక్ష్మి, దోరేపల్లి పద్మ, కొత్త శోభ, కొల్లు రేణుక, గద్దపాటి రేణుకలతోపాటు పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని తరలించారు. అనంతరం ఆలయ పూజారిని ఘనంగా సన్మానించారు.





# రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి : ఏఓ ఎం రేవతి

**చండూరు రూరల్,21జులై,ప్రభాతవార్త:** కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని చండూరు మండల ఏవో రేవతి సూచించారు.జూన్ 28వ తేదీలోపు ధరణి రిజిస్ట్రేషన్ అయిన పట్టాదారులు వారియొక్క పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్‌కార్డు,నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు రైతుబీమా దరఖాస్తు ఫారం నింపి వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియ ఆగష్టు 5వ తారీఖు వరకు కొనసాగుతుందని అన్నారు.

ఇప్పటికే దరఖాసునత చేసుకున్నవారి యొక్క నామిని మరణించినట్లయితే వారు తిరిగి నామిని పేరును మార్చుకోవాలని, ఇతర తప్పులు ఏవైనా ఉంటే ఈ నెల 30వ తేదీలోపు సరి చేసుకోవాలని ఏవో ఒక ప్రకటనలో తెలిపారు.

# స్టేట్ బ్యాంక్ రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ద్వారా తీసుకున్న రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు రీజినల్ మేనేజర్ మహమ్మద్ అలీముద్దీన్ అన్నారు. ఆదివారం స్థానిక స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ కార్యాలయంలో చిన్న మధ్యతరగతి వ్యాపారస్తులకు వివిధ రుణాల గురించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో రుణాల అవశ్యకతను వివరించారు. అనంతరం కొత్త వ్యాపారులకు లోన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు రుణగ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు వంశీ,రంజిత్‌గుప్తా, మైథిలి, త్రివేది, ప్రకాష్‌రావు, సుశీల్‌చంద్ర, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, జూలై 21 ప్రభాతవార్త** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట సాయిబాబా దేవాలయంతో పాటు రైల్వేకాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే సాయిబాబా,దత్తాత్రేయ స్వామివార్ల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేక పూజలు జరిపి మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. హనుమాన్‌పేట ఆలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) పూజలు చేయగా సాయంత్రం ఆయా ఆలయకమిటీల ఆధ్వర్యంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ వెంకటేశ్వర్లు, గౌరు దయాకర్, గుండా శ్రీనివాస్,నీలా పాపారావు, విగ్రహాల సుధాకర్, ప్రతాప్, నరేందర్, మట్టయ్య, సైదులు, సోమన్న, జగన్నాధరావు, జానకిరాముడు, శ్రీనివాసబాబు,రవి, నాగన్న, విక్రం, వెంకన్న, విజయ్, అంజిబాబు, ఆలయ పూజారి గోవింద్, పెండ్యాల పద్మ పాల్గొన్నారు.

